ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 07, ఆగష్టు 2022 16 పేజీలు



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్‌కి నివాళులర్పించిన ప్రముఖులు



2లో...



### పింఛన్ దారులకు..

# శుభవార్త

పంద్రాగష్టుకు
వజ్రోత్సవ కానుక
57 ఏండ్లు దాటితే వృద్ధాప్య పింఛన్
పెన్షన్ జాబితాలో కొత్తగా చేరిన
డయాలసిస్ పేషెంట్లు
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా
లబ్దిదారులు ..?
క్రమం తప్పిన పెన్షనర్‌ల
నిధుల విడుదల

ప్రభాతవార్త ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం

రాష్ట్ర వ్యాప్తంగా 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు శుభవార్త తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణలో వాడవాడలా పంద్రాగష్టు రజతోత్సవ వేడుకలు జరపాలన్నారు. ఈ వేడుకలలో తెలంగాణలో నివసించే ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 36లక్షల మందికి ఆసరా పెన్షన్‌లు అందిస్తున్నామని మరో 10లక్షల మందికి ఆగష్టు 15 నుండి ఆసరా పెన్షన్‌లు వజ్రోత్సవ కానుకగా ఇవ్వనున్నట్లు తెలియజేశారు. దీంతో తెలంగాణ వ్యాప్తంగా 46లక్షల మంది ఆసరా పెన్షన్‌ల లబ్ధిదారుల కోవలోనికి చేరుతారని తెలియజేశారు.

2 లో..

### ఖమ్మంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు

# అనుమతి

నెరవేరనున్న దశాబ్దాల కల
ర.166 కోట్లు మంజూరు
30 ఎకరాల స్థలం బదలాయింపు

కార్పొరేషన్ ఆగస్టు 6 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుపై ముందడుగు పడింది. నగరంలో స్థాపించే ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. ప్రతిపాదించిన మేరకు రూ.166 కోట్ల రూపాయల నిధులను మంత్రి పువ్వాడ చొరవతో ప్రభుత్వం విడుదల చేయగా 100 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతులను ప్రభుత్వం ఇచ్చింది. దీంతో ఖమ్మం కిరీటంలో మరో కలికి తురాయి చేరింది. జిల్లా విద్యాహబ్‌గా మారుతున్న నేపథ్యంలో విశేషంగా కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు జిల్లా ప్రజలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నగరంలోని పాత కలెక్టరేట్ స్థలంతో పాటు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల మొత్తం 30 ఎకరాల ప్రభుత్వ భూమిని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు బదలాయింపు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆర్ఎంపీ నిర్లక్ష్యానికి పసికందు మృతి



2 లో..

ఆర్ఎంపీ వైద్యుని ఇంటి ఎదుట
బాధిత కుటుంబం ఆందోళన
పరారీలో ఆర్ఎంపీ వైద్యుడు



### ఇంటర్ విద్యలో...

# వింత బాగోతం

ఖమ్మం, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ విద్యాశాఖ గాడితప్పుతోంది. బల్లాకింద చేయిచాచే ధోరణి పెరిగిపోయింది. ఇదే విద్యావ్యాపారులకు కలిసివచ్చే ఆయుధంగా మారింది. వారికి ముట్టజెప్పాల్సినవి పర్సంటేజీల రూపంలో ఏడాదికి ఓ మారు చెల్లిస్తే చాలు, ఆ శాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు. తాయిలాలు పుచ్చుకునే ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు పదికాలాలు ఉన్నంతకాలం అడ్డగోలుగా గల్లీగల్లీకి విచ్చలవిడిగా అనుమతులు లేని ఇంటర్మీడియట్ విద్య పేరుతో అకాడమీలు, ట్యూషన్, కోచింగ్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఈ సెంటర్లలో ఒక్కో విద్యార్థి నుంచి 2లక్షలు పైచిలుకే ఫీజులు రూపేణా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు మాత్రం మరోచోట కళాశాలలో అడ్మిషన్లు పొంది గుట్టుచప్పుడుగా కోచింగ్ సెంటర్లలో అడ్డదారిలో విద్య పొందుతున్నారు.

విచ్చలవిడిగా అకాడమీలు, కోచింగ్ సెంటర్‌లు
చదువులు ఒక చోట... అడ్మిషన్లు మరోచోట
తాయిలాలతో గమ్మునుంటున్న ఇంటర్ విద్యాశాఖ
జిల్లా కలెక్టర్ ఇక రంగంలోకి దిగాల్సిందే



2 లో..

# పింఛన్ దారులకు కేసీఆర్ శుభవార్త

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఆసరా పెన్షన్‌కు ధరఖాస్తు చేసుకుని వారికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేశారు. ప్రతి కుటుంబంలో 57 సంవత్సరాల నిండిన వారు సమీంలోని మీ సేవా కేంద్రాల నుండి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు యొక్క ఆధార్ లేదా ఓటర్ కార్డుపై ఉన్న వయస్సును పరిగణలోకి తీసుకోవబడుతుందని, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షలు, గ్రామాలలో లక్షయాభైవేలు వార్షిక ఆదాయం లోపు ఉన్న వారే మాత్రమే అర్హులని తెలియజేశారు. అదేవిధంగా కుటుంబంలో ఎవరికి ప్రభుత్వం ఉద్యోగం ఉన్న, నాలుగు చక్రాల వాహనం ఉన్న, ఇన్‌కంట్యాక్స్ పరిధిలో ఉన్న, 7.5 ఎకరాల మెట్ట భూమి ఉన్న, మూడెకరాల మాగాని భూమి ఉన్న పెన్షన్‌కు అనర్హులని పేర్కొన్నారు. సోమవారం నుండి పెన్షన్‌కు 57 సంవత్సరాలు నిండిన వారు ధరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా డయాలసిస్ వ్యాధిగ్రస్తులు కూడా ఆసరా పెన్షన్‌కు చేసుకోవాలని సూచించారు. అయితే ఈ ప్రక్రియ 15వ తారీఖులోపు పూర్తి కావడం కష్టతరం కాబట్టి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళి సమయం ఈ నెల 30వ తారీఖు వరకు పొడిగిస్తామని తెలియజేశారు.

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు లక్షపైనే లబ్ధిదారులు**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 2,49,018 మంది ఇప్పటికే ఆసరా పెన్షన్ పొందుతున్నారు. శనివారం కేసిఆర్ ప్రకటనతో మరొక లక్ష మంది వరకు లబ్ధిదారులు పెరిగే అవకాశం ఉన్నట్లుగా జిల్లా అధికారులు అంచనా వేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 1,49,917 మంది ఆసరా పెన్షన్ దారుల్లో 48,371 వృద్ధాప్య పెన్షన్‌లు, 24,660 దివ్యాంగులు, 62,084 వితంతువులు, చేనేత కార్మికులు 435 మొదలగు ఆసరా పెన్షన్ పొందుతున్న వారు ఉన్నారు. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 99,101 మంది ఆసరా పెన్షన్ దారుల్లో వృద్ధులు 33,136, దివ్యాంగులు 12,352, వితంతువులు 46,443, ఒంటరి మహిళలు 5,739, ఏఆర్‌టీలు 980, బోధకాలు 150, చేనేత కార్మికులు 18, బీడీఆకు కార్మికులు ముగ్గురు, ఆసరా పెన్షన్ పొందుతున్నారు. వీరిలో దివ్యాంగులకు రూ.3,116లు చెల్లిస్తుండగా మిగిలిన వారికి రూ.2,016లు వృద్ధాప్య పెన్షన్ అందిస్తున్నారు. వీరికి ప్రతినెల సుమారు రూ.49కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆసరా ఫించన్ పంపిణీ కోసం 2019 - 2020 మార్చి రాష్ట్ర బడ్జెట్‌లో 9,402 కోట్లు కేటాయించగా అప్పటి వరకు వృద్ధాప్య పెన్షన్ కోసం అర్హతగా ఉన్న 65 సంవత్సరాల వయస్సును 57 సంవత్సరాలకు తగ్గించారు. దీంతో 2020 -21కు రూ.2,356 కోట్లును పెంచి 11,728 కోట్లు కేటాయించారు. 2022 -2023 బడ్జెట్‌లో దీనినే కొనసాగించారు.

**-క్రమం తప్పిన పెన్షనర్‌ల నిధులు విడుదల**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసరా పెన్షన్, రేషన్‌బియ్యంపై ఆధారపడి జీవించే కుటుంబాలు లక్షలలో ఉన్నాయి. ప్రతి నెల 2వ తారీఖు వస్తే ఆసరా పెన్షన్ డబ్బుల కొరకు బ్యాంకులు, మినీ ఏటీయంల వద్ద వృద్ధులు, వికలాంగులు వందలాది సంఖ్యల్లో క్యూలైన్‌లో నిలబడి ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తీసుకోవడానికి ఉంటారు. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతను ఎదుర్కొంటున్న కారణంగా సకాలంలో ఆసరా పెన్షన్‌లు పంపిణీ చేయడం జరగడం లేదు. ఉదాహరణకు జూన్ నెలలో చెల్లించాల్సిన ఆసరా పెన్షన్‌ను నేటికి చెల్లించక ఎప్పుడు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయో తెలియక ప్రతి రోజు బ్యాంకుల చుట్టూ పెన్షన్ దారులు తిరుగుతూనే ఉన్నారు. ప్రతి నెల 2వ తారీఖున రావాల్సిన పెన్షన్ ఒక్కొక్క నెలలో 20 నుండి 30వ తారీఖు మధ్యలో ఖాతాలో జమ కావడంతో పెన్షన్ డబ్బులపై ఆధారపడ్డ వృద్ధులు, దివ్యాంగులు, వింతువులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. వీటిపై ఖచ్చితమైన సమాచారం తెలియజేసే వారు లేక ప్రతి రోజు రోడ్లపైకి రావాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా గత మూడు సంవత్సరాల పైబడి పెన్షన్‌ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు మొదలగు వారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 70వేల పైబడి ధరఖాస్తు చేసుకొని ఉన్నారు. వీరు ప్రతి నెల ఎప్పుడు వారికి కొత్త పెన్షన్ మంజూరు అవుతుందా అని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. గతంలో రెండు సార్లు సీఎం కేసిఆర్ కొత్తగా ఆసరా పెన్షన్‌లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా నేటికి ఆచరణలోనికి రాకపోవడంతో శనివారం ప్రకటించిన వజ్రోత్సవాల కానుకగా ఎంతవరకు ఆచరణలోకి వస్తుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్ విద్యలో... వింత బాగోతం

జిల్లా ఉన్నతాధికారులు వారి పనిలో వారున్నారు. ఇంటర్మీడియట్ ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారులు మాత్రం తాయిలాల కోసం ఇటు కోచింగ్ సెంటర్లు, ట్యూషన్ సెంటర్లు, అకాడమీలు, అనుమతులు లేని జూనియర్ కళాశాలల చుట్టూ తిరుగుతూ నీకిన్ని... నాకిన్ని... అనే విధంగా పంపకాలు వేసుకుంటూ బేరానికి దిగుతున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి.

**..కనీస అవగాహన లేని అధికారులు..**

ఖమ్మం కేంద్రంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కళాశాలలోనే విద్యార్థులు చదవాల్సి ఉంటుంది. కానీ విద్యార్థులు అడ్మిషన్ తీసుకునే కళాశాల ఒక పేరుతో ఉంటే ఆయా విద్యార్థులు విద్యను అభ్యసించేది మాత్రం అకాడమీలు, ట్యూషన్ సెంటర్లు, కోచింగ్ సెంటర్లలో తిష్టవేసి ఐఐటి, నీట్, ఎంసెట్, మెయిన్స్ ఇలా అనేక పరీక్షలకు ముందస్తుగా ప్రిపేర్ అవుతూనే ఇంటర్‌ను పూర్తి చేసేందుకు ఈ అడ్డదారిని ఎంచుకుంటున్నారు. ఏకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్లు పొంది అడ్డదారిలో మరోచోట విద్యను అభ్యసిస్తున్నారంటే పరిస్థితి ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు. విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్లలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటే ఆయా సెంటర్లపై దాడులు నిర్వహించి సెంటర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అధికారులకు కనీసం ఆ సెంటర్లు తమ పరిధిలోకి వస్తాయో రావో కూడా తెలియని అయోమయ పరిస్థితుల్లో ఖమ్మంజిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాశాఖ అధికారులు ఉన్నారంటే కనీసం వీరికి అవగాహన ఉందో లేక మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారో అర్థం కాని దుస్థితి ఏర్పడింది. దీనికి జిల్లా కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులే సరియైన రీతిలో షాక్ ఇస్తేతప్పా వారికి అవగతం అయ్యేలా లేదు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉదయం 5 గంటల నుండి మొదలుకొని రాత్రి 11 గంటల వరకు విద్యార్థులు వీరివద్దనే విద్యను అభ్యసిస్తున్నారంటే ఆ పరిధి ఎవరిదో కూడా తెలియని స్థితిలో అధికారులు ఉన్నారా అంటే ఆశ్చర్యపోవాల్సిందే.

**...నోటీసులిచ్చారు గమ్మునున్నారు..**

అనుమతులు లేని కోచింగ్ సెంటర్లు, అకాడమీలు, ట్యూషన్ సెంటర్లకు ఖమ మ్మం ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు నోటీసులు గత కొంతకాలంగా ఇస్తూనే ఉన్నారు. అయినా కూడా ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యిందంటే చాలు అధికారులు నోటీసులు ఇవ్వడం, తిరిగి ఆ వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవటం, ఈ దుస్థితి ఏ కోవకు చెందిందో ఈ పాటికి మీకు అర్థమయ్యే ఉంటుంది. ఒక విద్యార్థి నుండి చదువు చెప్పినందుకు భోజనాలు చేసినందుకు రాత్రి హాస్టల్లో బస చేసేందుకు మొత్తంగా లక్షాఅరవైవేల నుండి రెండులక్షల యాభైవేల వరకు వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులే చెపుతున్నారు. ఏ కోచింగ్ సెంటర్‌కు వెళ్లి చూసినా ఈ వింతబాగోతం ఎవరైనా కనులారా చూసి రావచ్చు. ఆ పిల్లవాడిని అడిగినా కూడా టక్కుమని సమాధానం చెప్పటం మానేసి నక్కిళ్లు పడుతూ సమాధానం చెపుతారు. ఇంటర్మీడియట్ ఏ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్నావు? అక్కడ చదవ కుండా కోచింగ్ సెంటర్లో ఎందుకు చదువుతున్నావు అని ఈ ఒక్క ప్రశ్న అడిగితే చాలు ఇటు ఇంటర్మీడియట్ అధికారుల లీలలు, అటు కోచింగ్ సెంటర్ల నిర్వాహకుల బాగోతం బట్టబయలు కావాల్సిందే. ఇది తెలిసి కూడా నోటీసులు ఇచ్చి కూడా అధికారులు గమ్మున ఉంటున్నారంటే వారికి ముట్టాల్సిన ముడుపులు ముడుతున్నాయి అనడంలో సందేహం లేదు. ఎవరైనా కోచింగ్ సెంటర్లకు వెళ్లి ప్రశ్నించి రండి వెనువెంటనే ఆ సమాచారం ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులకు తెలిసిపోతుంది. అంటే ఇద్దరూ కూడా తోడుదొంగల్లాగా మారి విద్యను వ్యాపారంగా మార్చేస్తూ కలుషితమైన సమాజంలో అడ్డగోలు విద్యాబోధనలో కలికితురాళ్లుగా మిగిలిపోతారనడంలో సందేహం లేదని ఈ విషయం తెలిసిన వారు అనక మానరు.

**... జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగాల్సిందే...**

ఖమ్మం జిల్లాలో ఖమ్మం కేంద్రంగా ఇటువంటి అడ్డగోలు వ్యవహారాలు సాగుతుంటే దీనికి అడ్డుకట్ట వేసేందుకు జిల్లా కలెక్టరే స్వయంగా రంగంలోకి దిగాల్సిన దుస్థితి ఏర్పడింది. అకస్మాత్తుగా కోచింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించి వాస్తవపరిస్థితులను తెలుసుకోవాల్సిన దైన్య స్థితి ఏర్పడింది. జిల్లా పేరును గంగలో కలిపేలా వ్యవహరిస్తున్న విద్యావ్యాపారులపై కొరఢా ఝుళిపించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇంటర్మీడియట్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తక్షణమే నిఘా ఉంచి విద్యార్థులకు అన్యాయం జరగకుండా భవిష్యత్తుతరాలకు మార్గదర్శకంగా నిలిచేలా చర్యలు ఉండాలని ప్రజలు భావిస్తున్నారు. అడ్మిషన్ పొందిన కళాశాలలో చదవకుండానే ఉన్నత శిఖరాలకు వెళ్లి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాక ఎవరైనా నీవు ఇంటర్‌లో ఏ కళాశాలలో చదివావు అని అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. మీ క్లాస్‌మెట్స్ ఎవరు, ఎంతమంది ఉన్నారు వారి వివరాలు మీకు తెలుసా అంటే అంత పేరు ప్రఖ్యాతలు సంపాదించి కూడా దొంగచాటుగా నక్కిళ్లుపడి నీళుల నమలాల్సిన పరిస్థితి భవిష్యత్తులో రాబోతుంది. ఇటువంటి ఘటనలకు చెక్ పెట్టేందుకు జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి సంబంధిత యంత్రాంగాన్ని తక్షణమే కోచింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించి సీజ్ చేసి ఆయా సెంటర్లలో చదువుతున్న విద్యార్థులకు విముక్తి కల్పించాల్సిన పరిస్థితులు రావాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతికి నివాళులర్పించిన ప్రముఖులు

**ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 6**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతిని పురస్కరించుకొని ఖమ మ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లోని కొత్తూరు వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని తెలిపారు. జయశంకర్ సర్ తెలంగాణ సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, వ్యవసాయ యూనివర్సిటీకి ఆచార్య జయశంకర్ పేరు పెట్టుకున్నామని మంత్రి అన్నారు. తెలంగాణ శ్వాసగా, తెలంగాణే ధ్యాసగా ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ లక్ష్మీప్రసన్న, కార్పొరేటర్లు ఎం.వెంకటేశ్వర్లు, కె.మురళి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ నిర్లక్ష్యానికి పసికందు మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఆర్ఎంపీ వైద్యం వికటించి ముక్కుపచ్చలారని రెండు నెలల పసిపాప మృతిచెందిన ఘటన మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామమైన పైడిగూడెం గ్రామానికి చెందిన కాక వీరస్వామి, గంగమ్మ దంపతులకు చెందిన రెండు నెలల పాపకు జ్వరం రావడంతో నర్సాపురం గ్రామంలో ఉన్న ఓ ఆర్ఎంపీ వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. ఆర్ఎంపీ వైద్యుడుపాపను పరిశీలించి తన వద్ద ఉన్న సిరప్‌ను పాపకు నోట్లో వేశాడు. అలాగే మరో మూడు రోజుల పాటు మందులు వాడాలని ప్రిస్క్రిప్షన్ చీటిని రాసి తన ఇంటి వద్దే ఉన్న మందుల షాపులో కొనుగోలు చేయించాడు. అనంతరం పాపను తీసుకుని తమ స్వగ్రామం పైడిగూడెం ఆటోలో వెళ్తుండగా కొంత దూరం వెళ్ళే సరికి పాప కదలిక లేకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు పరిశీలించగా పాప మృతిచెందినట్లు గుర్తించారు. వెంటనే తిరిగి ఆ ఆర్ఎంపీ వైద్యుని ఇంటి వద్దకు వెళ్ళగా విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ వైద్యుడు నెమ్మదిగా అక్కడి నుండి ఉడాయించాడు.

పాప మృతిచెందడంతో బాధిత కుటుంబం నర్సాపురంలోని వైద్యుని ఇంటి ముందు లభోధిభోమంటూ ఆందోళనకు దిగారు. ఆర్ఎంపీ వైద్యుడు చేసిన చికిత్స కారణంగానే తమ పాప మృతిచెందిందని, తమ పాపకు నోట్లో వేసిన మందును ఆర్ఎంపీ వైద్యుడు తమకు ఇవ్వలేదని, తన వద్దే ఉంచుకున్నాడని వారు విలేకర్లకు తెలిపారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించారు.

# ఎస్సై రాతపరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్**

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త:**

జిల్లాలో ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు బయోమెట్రిక్ సిస్టింతో పూర్తిగా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లు, చుట్టప్రక్కల లౌడ్ స్పీకర్లు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 500 మీటర్ల వరకు ప్రజలు గుంపుగా ఉండకూడదని, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్ధులు పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రానికి రావాలని, శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. 9 పరీక్షా కేంద్రాలలో 3458 మంది అభ్యర్ధులు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు నిర్వహిస్తారని, 9 గంటలకే అభ్యర్ధ పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయండి

**- ఈనెల 9నుండి 15వరకు పాదయాత్ర**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్**

మంథని - ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్యవచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నాటి నుండి నేటివరకు కాంగ్రెస్ పార్టీ ప్రదా నమంత్రులు, ముఖ్యమంత్రులు దేశానికి చేసిన సేవలను అభివృద్ధి పనులను గ్రామగ్రామాన వివరించటానికి ఈనెల 9నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9 నుండి మంథని మండలం దుబ్బపల్లిలో ప్రారంభమైయే ్య ఈ పాదయాత్ర 15వ తేదీ పెద్దపల్లికి చేరుకుని ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొం టారని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో భాగంగా దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి స్వాతం త్ర్యం తీసుకరావటంతో కాంగ్రెస్ పార్టీ పాత్ర గురించి ప్రజలకు వివరించటం జరుగు తుంద న్నారు. అదేవిధంగా ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసా లపైన ధరల పెరుగు దలపైన, నిత్యవసర నిరసిస్తూ ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ధీమాను ఇస్తు పాదయాత్రను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాదయాత్రను మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని దీనికోసం గ్రామాల వారిగా కా ంగ్రెస్ నాయకులు కృషిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, జంజర్ల శేఖర్, కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, డిసిసి మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, తోకల మల్లేశ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మంథని - ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కే ంద్రంలో శనివారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ చిన్నిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పౌష్టికాహారం, బాలామృతం,పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, స్థానిక కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, టిఆర్‌ఎస్ నాయకులు నక్క శంకర్, అంబటి నర్సింగ్, దండు రమేశ్, సాయికృష్ణ, పట్టణ టిఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, అంగన్‌వాడీ వర్కర్ శోభారాణి, ఆయా అంబటి విజయ, ఆశా వర్కర్ లక్ష్మితో పాటు తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ చారి జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ నిరంతర పోరాట వీరుడు, స్వర్గీయ ప్రొ.జయశంకర్ చారి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ శనివారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి సంఘ అధ్యక్షుడు నాంపల్లి సింహా ద్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జయశంకర్‌చారి చేసిన సేవలను గుర్తుకు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, ఎఎంసి వైస్‌చైర్మెన్ సుధాకర్‌గౌడ్, మార్గం గంగాధర్, మున్సిపల్ సిబ్బంది, స్వర్ణకార సంఘ సభ్యులు రామోజీ ప్రవీణ్, శ్రీరాం ప్రసాద్, నాంపల్లి శ్రీనివాస్, నాంపల్లి రాజేంధర్, వంగ మహేష్, శ్రీనివాస్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని రచ్చపల్లి గ్రామానికి చెందిన కెక్కెర్ల రాజయ్యకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం రచ్చపల్లి సర్పంచ్ కనవేన శ్రీనివాస్ అతని కుమారునికి అందజేశారు. ఆనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కెక్కెర్ల రాజయ్య మరణించగా ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధి కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ద్వార సిఎంఆర్‌ఎఫ్‌కు ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రరూ. 56,000 చెక్కును మృతుడు రాజయ్య కుమారుడు కెక్కెర్ల సాయితేజకు జడ్పీ చైర్మన్ ఆదేశాల మేరకు అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు సల్పాల లావణ్య, కొల్లూరి బాగ్య, వడ్లకొండ సునిత, టిఆర్‌ఎస్ నాయకులు లింగయ్య,వంకుడోత్ తిరుపతి, కెక్కెర్ల సాయి, కనవేన గోపి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారసంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమికను పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలో పలు సంఘాలు ఘనంగా నివాళులు అర్పించాయి. పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార భవన్‌లో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ సాధనకోసం చేసిన పోరాటం ఆయన ఆశయాలను వివరించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గుండోజు ప్రవీణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి సిరికొండ నాగన్న, వోపా నాయకుడు తంగళ్లపల్లి మదూకర్, పూసాల బాలాజీ, వంగల తిరుమలేశ్, విజయ్‌కుమార్, కొముర్జోఉ వేణు, రామూర్తి, నగేశ్, మూగల సత్యనారాయణ, సాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

మెట్‌పల్లి రూరల్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :



తల్లిపాల వారోత్సవం సందర్భంగా మెట్‌పల్లి పట్టణ, మండల అంగన్‌వాడీ టీచర్లు మెట్‌పల్లి మండల సమావేశ మందిరం నుండి ర్యాలీగా బయలుదేరి డబ్బాపాలు వద్దు తల్లి పాలు ముద్దు అని నినాదాలతో శనివారం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎంపిపి మారు సాయిరెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమైనవని పిల్లలకు తల్లిపాలే మంచి పౌష్టిక ఆహారమని ప్రతి ఇచ్చి వారికి పౌష్టిక ఆహారాన్ని అందించి పౌష్టిక వంతులుగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, భాగ్యలక్ష్మి, సుమలత, వనజ, స్రవంతి ,బాగ్యలక్ష్మి, సుమలత, మంగ, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మండలంలోని కుస్తాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సరికెల లక్ష్మిమహిపాల్ మాట్లాడుతూ తల్లి పాల గురించి, వాటి ఆవశ్యకత గురించి వివరించారు. బిడ్డకు తల్లిపాలు టీకా లాంటిదని పిల్లలకు బాల్యదశలో తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా విధించబడును

**-మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య ఆదేశాల మేరకు పట్టణంలోని పలుషాపులపై దాడులు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్స్, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్లు శనివారం మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకుని రూ.8వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 125మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడినచో జరిమానా విధించబడునని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్‌గాని, ప్లేట్లు గాని గ్లాసులు గాని వాడినచో రూ.5వేల నుండి 50వేల వరకు జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, ముజిబ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ధర్మేంధర్, పున్నంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించాలని విఆర్‌ఎల నిరసన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్‌ఎ ఐక ్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇ బ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్‌ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 13రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు. కాగా శనివారం ప్రొ.జయశంకర్ సార్ జయంతిని పురష్కరించుకుని చిత్రపటానికి విఆర్‌ఎలు పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్‌ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఎసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పుర్రె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల విఆర్‌ఎలు పాల్గొన్నారు.

## ముర్రుపాలు తాగితే రోగ నిరోదక శక్తి పెరుగుతుంది

### - మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ

చొప్పదండి ప్రభాతవార్త:



పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ కస్తూరి, వైద్యాధికారి కీర్తన అన్నారు. ఈ మేరకు ఐసిడిఎస్ ఆద్వర్యంలో పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు, సామూహిక సీమంతాల కార్యక్రమంలోవారు పాల్గొని మాట్లాడారు. ఆరు నెలలు కేవలం తల్లిపాలు త్రాగడం ఏడవ నెల నుండి అనుబందమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని అన్నారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సాదారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం కెసిఆర్ కిట్టు అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా గర్భిణి స్త్రీలకు పసుపు, కుంకుమ పూలునూతనవస్త్రాలను పూలను, పండ్లను అందజేసి శ్రీమంతాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పోషణ్ అభియాన్ బృందం మౌనిక, సమత, అంగన్‌వాడి ఉపాధ్యాయులు సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి : జీయం శ్రీనివాస్

రామగిరి-ప్రభాతవార్త



ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఏపిఎ జీయం(ఆర్జీ3 ఇంచార్జీ జీయం) ఎన్‌వికె శ్రీనివాస్ శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఇంచార్జీ, ఏపిఎ జీయం ఎన్‌వికె శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమావేశమైన ఆయన ఆగస్టు15 రోజు నిర్వహించే వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనతరం ఆయన మాట్లాడుతూ అన్ని గనులపై, డిపార్ట్మెంట్‌లపై కార్యలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జీయం కార్యలయంలో అవిష్కరించే

పతాకావిష్కరణకు అందరూ విధిగా హాజరుకావాలని కోరారు. అదే విధంగా హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీయంలు గుంజపడిగే రఘుపతి, బి.బైద్య, ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, వై.రాజశేఖర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు (ఓసిపి2, పిఒ) మచ్చగిరి నరేందర్, ఫైనాన్స్ ఏజీయం శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనులాబద్దీన్, పారెస్టు డిజీయం బానోతు కర్ణ నాయక్, ఎస్‌ఎస్‌ఓ ఇనుగాల అక్కినారాయణ, పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఐఈడి డిజీయం చంద్రశేఖర్, సివిల్ ఎస్‌ఈ పద్మరాజు, ఎండి షఫీ, రాజేశ్వరి, సునీల్ ప్రసాద్, మురళి, కావురి మారుతి, కో ఆర్డినేటర్ లక్ష్మణ్, తదితరులున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల వితరణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భారతదేశ 75వ స్వతంత్ర్య భారతదేశ వజ్రోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వజ్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలనే ఆదేశాల మేరకు పలువురికి పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్‌లో లయన్స్‌క్లబ్ ఉచిత కుట్టుమిషన్ కేంద్రం వద్ద శనివారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా ఉచితంగా జాతీయ జెండాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేష్, కోట గంగాజీవన్, మహాజన్ నర్సింలు, బండారి రాజు, దొంతుల పవన్, చంద్రశేఖర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట

### -బిజెపిలో చేరిన పలువురు యువకులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

బిజెపి జిల్లా అధ్యక్షుడు బద్దం గంగాధర్ ఆద్వర్యంలో పట్టణానికి చెందిన



పలువురు యువకులు బిజెపి పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరగా వారికి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్‌లు కండువ కప్పి పార్టీలోకి శనివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ సుస్థిర పాలనలో రాష్ట్రంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపి ఆర్వింద్‌లు చేస్తున్న అభివృద్ధి చూసి బిజెపిలో యువత పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజావ్యతిరేకంగా యువత పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన సమయం అసన్నమైందని తెలిపారు. కాగా పార్టీలో కొత్త సాయికుమార్, దువ్వ విఘ్నేశ్వర్, కోరుట్ల సంతోష్, దొంతుల అఖిల్, రాంగిరి అభినయ్, కర్ని వినయ్, సాయితేజ, శివానంద్‌లు చేరారు.

## అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

### -గౌడ సంఘం జిల్లా అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని తెలుపడం హర్షనియమని గౌడ సంఘం జిల్లాశాఖ అద్యక్షులు తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ బహుజనవిప్లవ వీరుడు అన్ని వర్గాలను ఏకం చేసి 21 కోటలు అక్రమించుకుని ఏడు నెలలు గొల్కొండను యేలిన సర్దార్ సార్వాయిపాపన్న 350 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్య స్థాపకుడై చరిత్ర సృష్టించడాని అన్నారు. కొందరు కుట్ర పూరిత విదా నాలతో పాపన్న చరిత్ర తేరమీదికి రాకుండా తొక్కి పెట్టాలని ప్రయ త్నించారని అన్నారు. నేడు టిఆర్ఎస్‌ప్రభుత్వం అధికారికంగా



జయంతి వేడుకలను నిర్మిస్తామని పేర్కొనడం గౌడ సామాజికవర్గానికి సరియైన గుర్తింపును రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిందని అన్నారు. హైద్రా బాద్‌లోని ట్యాంకుబండిపై పాపన్న కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాపన్న యెలిన కోట గోడలు కూలి అనవాళ్లు లేకుండా పోతున్నాయని శిథిలావస్తకు చేరిన వాటిని మరమ్మత్తులు చేయాలని అన్నారు. కోటను రక్షిస్తే పర్యాటక కేంద్రంగా చేసి ప్రపంచానికి పాపన్న చరిత్ర అందించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్రావు, రాష్ట్ర పురపాలక ఐటిశాఖ మంత్రి కెటి రామరావు, బిసి సంక్షేమ శాఖమంత్రి గంగుల కమ లాకర్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలి పారు.

## చేనేత బతుకుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

### -వస్త్రోత్పత్తి సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్

చొప్పదండిప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేనేత బ్రతుకుకు భరోసా కల్పించడం హర్షనియమని వస్త్రోత్పత్తి సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు బీమా కల్పించడం అభినంద నియమని అన్నారు. ఐదు లక్షల బీమా కల్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖ రావు పురపాలక శాఖమంత్రి కెటి రామరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా ఐదు లక్షల ఉచిత బీమా పథకాన్ని ప్రారంభించడం కార్మికులకు అండగ నిలిచినట్లని అన్నారు. ఈబీమా వల్ల ఎనబైవేల మంది నేతన్నలకు దీమా కలుగుతుందని అన్నారు.

## పద్మశ్రీ ఆవార్డు గ్రహితను కలసిన జ్ఞానసరస్వతి ఆలయ నిర్వహకులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్ప దండి పట్ట ణంలో అత్యంత విశిష్టత కలిగిన శివ కేశవ ఆలయ సమీ పంలో నూతనంగా నిర్మి స్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ నిర్వ హకులు పద్మశ్రీ ఆవార్డు గ్రహిత శ్రీబాష్యం విజయసారథిని కలిసారు. ఈమేరకు శనివారం కరీంనగర్‌లోని శ్రీపురంలో గల ఆయన నివాసంలో కలిసి ఆలయ నిర్మాణం గురించి నిర్వహకులు వివరించారు. ఆలయ విశిష్టతను జ్ఞాన సరస్వతి అమ్మవారి విశిష్టతను చొప్పదండి ప్రశస్తిని చాటుతూ సంస్కృతంలో శ్లోకాలు పాటలు రాయాలని ఆలయ కమిటి నిర్వహకులు శ్రీబాష్యం విజయ సారథికి విన్న వించారు. ఆలయ నిర్వహకులు సింహచలం జగన్ మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డి, సంబోజి శేఖర్, తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్, కందుల స్కైలాబ్‌గౌడ్, కుర్మచలం రత్నాకర్, పుల్యాల లక్ష్మారెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, మొలుమురిరమేష్, గోనే రవి, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పద్మశ్రీ ఆవార్డు గ్రహితను ఆలయ కమిటి నిర్వహకులు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ సిద్దాంత కర్త ఉద్యమ స్పూర్తిప్రధాత ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దిశ, దశను నిర్దేశించిన మహానుబావుడు జయశంకర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఖాజా అలి, మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులురవీందర్,శ్రీదర్ రెడ్డి, అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యాహ్న బోజనాన్ని తనికి చేసిన సర్పంచ్

కొడిమ్యాల ప్రభాతవార్త:

మండల పరిదిలోని తీర్మలాపూర్ హైస్కూల్ మద్యాహ్న బోజనాన్ని సర్పంచ్ గంగుల ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా బోజన కార్మికులతో వారు మాట్లాడుతూ వంటలు బాగున్నాయని, రోజు నాణ్యమైన బోజనం పిల్లలకు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగులమల్లేష్‌యాదవ్, కార్యదర్శి జె. కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, పాఠశాల ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా జయశంకర్ జన్మదిన వేడుకలు

ఎర్రుపాలెం,ఆగస్టు 6, ప్రభాతవార్త :
స్థానిక టీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అద్యక్షులు పంబి సాంబశివరావు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష,వైస్ ఎంపీపీ రామకోటేశ్వర రావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డిలు కేక్ కట్ చేసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనిగండ్లపాడు సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తంరాజు, వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు, భూకానయ రాము, మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కుడుములు మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎర్రుపాలెం ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలి, రామాపురం సర్పంచ్ గోపాలరావు, మండల



యువజన అద్యక్షులు కొండపాటి సాంబశివరావు, కామిశెట్టి పవన్‌కుమార్, దేవరకొండ హన్మంతరావు, మహిళా అద్యక్షురాలు శీలం ఉమామహేశ్వరి, ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ పాలశెట్టి తిరుపతిరావు, తక్కలపాటి వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, ఆచార్య జయశంకర్‌కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎండీవో కార్యాలయంలో స్థానిక ఎంపీటీసీలు,



సర్పంచులు ఆద్వర్యంలో ఎండీవో, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది అందరి సమక్షంలో ప్రొపెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీలు కూరపాటి యశోద, శీలం జయలక్ష్మీ, అన్నపూర్ణమ్మ, నర్సింహా, సగ్గుర్తి కిషోర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు బాబుషా, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ చిరంజీవి, షేక్ బాజీలు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన రహదారిని పరిశీలించిన భట్టి విక్రమార్క

## - వైరా నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ తప్పనిసరి-నిధుల మంజూరుకు కృషి చేస్తా

మధిర,ఆగస్టు 6, ప్రభాతవార్త :
మధిర-నందిగామ రహదారికి భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు లేకుండా శాశ్వత ప్రాతిపధికన పనులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదిన మధిర శాసన సభ్యులు సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క శనివారం పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు శుక్రవారం మధిరలో కురిసిన వర్షానికి రాయపట్నం గ్రామ శివారు వద్ద కోతకు గురైన మధిర-నందిగామ రహదారిని భట్టి విక్రమార్క పరిశీలించారు. ఆ ప్రాంతంలో తాత్కాలిక మరమ్మత్తు పనులను చేపడుతున్న ఆర్ అండ్ బి డీఈతో మాట్లాడిన ఆయన ప్రస్తుతం చేపడుతున్న తాత్కాలిక మరమనమత్తుల వలన ప్రయోజనం ఉండదని శాశ్వత ప్రాతిపధికనీ ప్రాంతంలో రహదారి నిర్మాణంతో పాటు కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇందుకు సంబంధించి తనకు అవసరమైన పనులకు గాను నివేదికలను అంచనాలతో కలిపి అందచేయాలని డీఈని ఆయన ఆదేశించారు. రహదారిని పరిశీలించేందుకు వచ్చిన భట్టి విక్రమార్కకు రాయపట్నం గ్రామానికి చెందిన పలువురు రైతులు ప్రజలు తమ పొలాలు, ఇండ్లు చిన్నపాటి వరద నీటికే ముంపుకు గురైతున్నాయని, వరద



నీరు గ్రామం మీదికి రాకుండా నిలువరించే విధంగా చర్యలు చేపట్టే విధంగా చూడాలని ఆయనను కోరారు. దీంతో భవిష్యత్తులో ఈ రహదారి మరమ్మత్తుతో పాటు వరద నీరు నేరుగా ఏరులో కలిసే విధంగా కల్వర్టుల నిర్మాణంకు గాను నివేదికలను తయారు చేయాలని డీఈకి సూచించారు. ఈ పనులకు సంబంధించి శాఖ పరంగా ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాలని తాను కూడా వారితో మాట్లాడి నిధుల మంజూరు కృషి చేస్తానని పేర్కొన్నారు. అంనతరం ఆయన మధిర మృత్యుంజయస్వామి ఆలయం వదనద వైరా నదిపై నిర్మించిన చెక్ డాం ప్రాంతంలో కోతకు గురైన పరిస్థితిని పరిశీలించిన ఆయన ఈ ప్రాంతంలో గతంలోనే వైరా నదికి ఇరువైపున రైల్వే బ్రిడ్జి ప్రాంతం వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరడం జరిగిందని



అన్నారు. అలాగే పట్టణం నుంచి వచ్చే డ్రైనేజీ కాల్వను చెక్ డ్యాం సమీపంలో కలిపారని, దీనిని భక్తులకు అసౌకర్యం లేకుండా శివాలయం ముందు బాగం నుండి మరో 100మీటర్లు పొడిగించి ఏటిలో కలపాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో తాను చర్చించి అవసరమైన చర్యలతో పాటు నిధుల మంజూరుకు కృషి చేస్తానని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వర్లు కోనాధని కుమార్, మండల పట్టణ బాధ్యులు మిర్యాలరమణగుప్తా, దారా బాలరాజు, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, అద్దంకి రవి, ఆదూరి శ్రీను, మాగం ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మధిర కోర్టు ఏజీపీగా సుబ్రహ్మణ్యం నియామకం

మధిర, ఆగస్టు 6, ప్రభాతవార్త :



మధిర జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు పరిధిలో ప్రభుత్వ కేసులను వాధించేందుకు గాను సహాయ ప్రభుత్వ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాధి దేవరపల్లి సుబ్రహ్మణ్యంను నియమిస్తూ ఉత్తం ్వలు జారీ అయ్యాయి. మధిర కోర్టు పరిధిలోని మధిర,ఎర్రుపాలెం,బోనకల్, వైరా,తల్లాడ మండలాలకు సంబంధించిన ప్రభుత్వం తరుపున కేసులు వాధించనున్నారు. మూడేళ్ళ కాలం పాటు కొనసాగుతున్న ఈ పదవిలో ఆయనకు గౌరవ వేతనం కింద నెలకు రూ. 20వేలు ప్రభుత్వం చెల్లించనున్నది. ఈయన నియామకం పట్ల మధిర బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు, ఆయన మిత్రులు అభినందనలు తెలిపారు.



## రాయపట్నం వద్ద రహదారికి గండి

*లింగాల చొరవతో తక్షణ తాత్కాలిక పనులు*

మధిర,ఆగస్టు 6, ప్రభాతవార్త :
మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి వైరా ఏరుతో పాటు సమీప గ్రామాల నుంచి వరద నీరు పోటు ఎత్తడంతో రాయపట్నం గ్రామం శివారులో ఆర్ అండ్ బి రహదారికి గండి పడింది. రాత్రి కోతకు గురైన ఈ ప్రాంతంలో శనివారం ఉదయం వరకు వాహనాల రాకపోకలు కొన సాగిన క్రమంలో ఒక్కసారిగా కుంగిపోయి గండిపడడంతో అప్రమత్తమైన పోలీసులు స్థానిక గ్రామస్తులు మదిర-నందిగామ రహదారిని మూసివేశారు. విషయాన్ని తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు. నాగేశ్వరరావు, ఎంపీపీ లలిత, ఇతర నాయకులు ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి,ఈవోఆర్డీ శాస్త్రిలతో కలిసి ఆ ప్రాంతానికి చేరుకొని తక్షణ తాత్కాలిక రహదారి పునరుద్ధ రణ పనులకు సంబంధించి ఆర్ అండ్ బి అధికారులకు సమాచా రం అందించారు. విషయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువెళ్ళారు. లింగాల ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి తాత్కాలిక పనులకు సంబందించి అవసర మైన నిధులను తక్షణ మంజూరు చేసి పనులు చేపట్టాల్సిందిగా ఆదేశిం చారు. ఈ మేరకు రహదారి తాత్కాలిక పునరుద్ధరణ పనులను వేగవంతం చేశారు. ఈ పనులు శనివారం రాత్రి వరకు పూర్తి కానున్నాయని ఆదివారం నుండి రహదారి మీదుగా వాహనాల రాకపోకలను పునరుద్ధరించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



బోనకల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఈ నెల 1-7వ తేదీన జరిగే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ఎంపీడీవో ఆఫీస్ బోనకల్ సెక్టార్ లెవల్ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపీపీ కంకణాల సౌభాగ్యం మాట్లాడుతూ.... తల్లిపాల వలన కలిగే లాభాలు, విశిష్టత గురించి మాట్లాడారు. అనంతరం అడిషనల్ సీడీపీవో వీరభద్రమ్మ,అడిషనల్ సీడీపీవో కాండర్‌పోయా మెడెన్ ఎంపీడీవో, బోనకల్ ఎంపీటీసీలు తల్లిపాల ఉగరించి తల్లిపాల ఉపయోగాలు గురించి వివరించారు. పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు కేవలం 6నెలల వరకు తల్లిపాల గురించి మాట్లాడారు. దీనిలో భాగంగా 12మంది గర్భిణీ స్త్రీలకు ఎంపీపీ,ఎంపీడీవోల చేతుల మీదుగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు ప్రారంభం



ఎర్రుపాలెం,ఆగస్టు 6, ప్రభాతవార్త :
ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం దివ్యక్షేత్రం వార్షిక పవిత్రోత్సవంలు ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేది వరకు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో కె జగన్ మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని, సంవత్సర కాలంలో స్వామి వారికి జరిపేటటువంటి నిత్యక్రియలు పూజలు కైంకర్యాలు వంటి వాటిలో తెలిసి తెలియక జరిగే పొరపాట్ల యొక్క దోష నివారణకొరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ దర్మకర్త ఉప్పల కృష్ణమోహన్ శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా కోరారు.

## శిరీషకు శుభాకాంక్షలు



ఎర్రుపాలెం,ఆగస్టు 6, ప్రభాతవార్త :
స్థానిక ఎంపీపీ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అద్యక్షురాలుగా 3సంవత్సరాలు గడిచి 4వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందుకు దేవరకొండ శిరీషతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తలిపారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీడీవో సూపరింటెండెంట్ మండల పార్టీ అద్యక్షులు పంబి సాంబశివరావు అన్ని గ్రామాల ఎంపీటీసీలు, ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీపీకి మాజీ మార్కెట్ చైర్మన్ చావా రామకృష్ణలు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.




## జెడ్పీ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన ఎంపీపీ

*చుంచుపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ చైర్మన్‌గా కోరం కనకయ్య బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీడీవో రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం జెడ్పీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకొని చుంచుపల్లి మండలం తరపున ప్రత్యేక జ్ఞాపికను అందించారు. జెడ్పీ సీఈవో విద్యాలత పాల్గొన్నారు.

## డీఈవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



నివాళులర్పిస్తున్న డీఈవో, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని శనివారం నిర్వహించారు. డీఈవో సోమశేఖరశర్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. తెలంగాణ భావజాలాన్ని దేశం నలుదిశలా వ్యాప్తి చెందించిన మహనీయులు జయశంకర్‌సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కే.జ్యోతి, వి.జ్యోతి, సెక్టోరియల్ ఆఫీసర్లు నాగరాజశేఖర్, సైదులు, అన్నామణి, సతీష్‌కుమార్, సిబ్బంది అప్పారావు, అరుణశ్రీ, కౌసర్, సంధ్య, ప్రసాద్, దుర్గాప్రసాద్, నవీన్, మమేష్‌లు పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ 82వ స్నాతకోత్సవంలో భాగంగా శుక్రవారం యూనివర్సిటీ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తగూడెంకు చెందిన గండూరి బ్లెస్సీ ఉస్మానియా యూనివర్సిటీలో నుంచి జియో ఫిజిక్స్‌లో పీహెచ్‌డీని డాక్టర్ ఉదయ్‌లక్ష్మి పర్యవేక్షణలో ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ స్టడీస్ ఎలాంగ్ ది ముసి జియో సైంటిఫిక్ అప్రోచ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు పీహెచ్‌డీ డాక్టరేట్ లభించింది. నకు వచ్చిన డాక్టరేట్‌ని గవర్నర్ చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అనానరు. డాక్టరేట్ రావడానికి అవసరమైన తన తల్లిదండ్రులు, భర్త, స్నేహితుల ప్రోత్సాహం, ధైర్యం వల్లనే తాను డాక్టరేట్‌ని పొందానని ఆనందం వ్యక్తం చేశారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*

జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారం కోసం చొరవ చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.చంద్రశేఖరప్రసాద్ అన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో పోలీసులు, న్యాయవాదులతో సమీక్షించారు. రాజీ పడదగిన క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను పరిష్కరించుకోవాలని, స్టేషన్ల వారీగా క్రిమినల్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, జూఇనయర్ సివిల్ జడ్జి రామారావు, మొదటి అదనపు



జూనియర్ సివిల్ జడ్జి కే.దీప, మూడవ అదనపు జూనియర్ జడ్జి నీలిమ, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, ఏపీపీ పీడీవీ లక్ష్మీ, ఏపీపీవోలు విశ్వశాంతి, లావణ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలోజయశంకర్ జయంతి

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 6:*



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు. రుద్రంపూర్‌లోని అమరవీరుల స్ఫూర్తి ప్రాంగణంలో జయశంకర్ విగ్రహానికి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రసాధన ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారని, తెలంగాణ స్వరాష్ట్రం కోసం తన జీవితాన్నే అంకితం చేశారని, ఆజన్మబ్రహ్మచారిగా మిగిలిపోయారని, ఆయన ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, సత్తార్‌పాషా, శేఖర్‌బాబు, కుమార్, నటరాజ్, పొదిల శ్రీనివాసరావు, జల్లి కిరణ్, రవీందర్, భీముడు, మంగా రమేష్, యాకయ్య, జోసెఫ్, వెజ్జాల శ్రీనివాస్, కలవల శ్రీనివాస్, కుమారస్వామి, రాజు, దేవేందర్, రాజీరు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో జయశంకర్ సార్ జయంతి

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పోషించిన కీలకపాత్రను గుర్తు చేసుకున్నారు. జీఎం పర్సనల్ బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పా) బలరాం, జీఎం పర్సనల్ ఆనందరావు, జీఎం సీపీపీ కొండయ్య, కార్పోరేట్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి, సీఎంవోఏఐ కార్పోరేట్ అధ్యక్షుడు ఎంఆర్‌జీకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తరగతులు నిర్వహించాలని విద్యార్థుల ఆందోళన

*సుజాతనగర్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*

మండలంలోని గరీబ్‌పేట పంచాయతీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు నెలలుగా గణితం టీచర్ లేకపోవడంతో తమకు తరగతులు నిర్వహించడం లేదంటూ 9, 10 తరగతుల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఉన్న టీచర్ కూడా రిటైర్డ్ కావడంతో సైన్స్ టీచర్ గణితం చెప్తుంటే తమకేమీ అర్థం కావడం లేదని విద్యార్థులు ఆరోపిస్తూ కలెక్టరేట్‌కు కాలినడకన బయల్దేరారు. దీంతో ఎస్ఎంసీ చైర్మన్ లింగమల్లు, గంగుల తిరుపతిలు విద్యార్థులకు నచ్చజెప్పి సముదాయించారు. తమ పాఠశాలకు పూర్తిగా టీచర్లు రావాలని, ఎవరొచ్చినా డిప్యుటేషన్‌పై వచ్చి మళ్లీ వెళ్లిపోతున్నారని, తమకు తరగతులు నిర్వహించడం లేదని, తమ పిల్లలను ఇంకా సర్కార్ బడులకు ఎలా పంపించాలంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పిడుగుపాటుకు పత్తిచేను ధ్వంసం

*చంద్రుగొండ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన జ్యోతి కళావతి అనే మహిళా రైతు చేనులో శనివారం కురిసిన వర్షానికి పిడుగు పడి పత్తిచేను ఎండిపోయిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన కళావతి అనే వమిళా రైతు చేను చంద్రుగొండ శివారు ఉత్తరపొంటే గ్రామం పక్కన తమ పత్తిచేలో శనివారం ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో వచ్చిన వర్షానికి పిడుగుపడటంతో అరెకరం పైగా మొక్కలు ఎండిపోయినట్లు రైతు తెలిపింది. ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని ఆమె కోరారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



మండలంలోని లోతువాగు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ నిజాముద్దీన్ ఉరేసుకొని ఆత్మహత్యక పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... నిజాముద్దీన్, అతని భార్య అఫ్రిన్‌తో తరచూ గొడవలు జరుగుతుండేవి. గత రెండు నెలల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మద్యం మత్తులో తీవ్ర మనస్థాపానికి గురైన నిజాముద్దీన్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని మరణంపై ఎలాంటి అనుమానం లేదని తల్లి మహబూబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పైల్వాన్ అంబర్‌పేట్ శంకర్‌కు సన్మానం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*

కరోనా కాలంలో నిరుపేద కుటుంబాలకు నేనున్నా అంటూ భరోసా ఇచ్చి వారికి నిత్యావసర వస్తువులతో పాటు కావాల్సిన అన్ని విధాల సహాయ సహకారాలు అందజేసిన అంబర్‌పేట్ పైల్వాన్ శంకర్ శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను తెలంగాణ క్రాంతి ఆధ్వర్యంలో ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికి శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మామిడి సాంబశివరావు, బండారి సాగర్, నాగేశ్వరరావు, పుట్ట కనకరాజు, శాగంటి ఉదయ్, రాయిచెట్టి కుమారస్వామి, సానబోయిన రాజు, కొలిపాక రాజేష్, బుర్ర సతీష్, కోల నాగవరమ్మ, శ్రీకాంత్, లోకేష్, మౌనిత్, వంశీ, నయీం, సాయి, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



# క్రీడామైదానంకు దారేట్లా..

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటీనరీకానీలో గల రాణీరుద్రమ దేవి క్రీడా ప్రాగణంలోకి వేళ్ళాలంటే దారేట్లా అన్ని పలువురు క్రీడాకారులు, వాకింగ్, వ్యయమంకు వేళ్లేవారు ప్రశ్నింస్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల ఆర్జీ3 సింగరేణి సంస్థలోని కార్మికుల, వారి కుటుంబ సభ్యుల, ప్రభావిత గ్రామాల వారికి ఉయోగకరంగా ఉండేదుంకు ఏన్నో లక్షల నిధులు వెచ్చించి వారి ఆర్యోగాలను కాపాడుట కొరకు ఏర్పాటు చేసిందే రాణీరుద్రమ దేవి క్రీడా ప్రాగణం.! అయ్యితే గత కొద్ది రోజులుగా భారీ స్థాయిలో కురుస్తున్న వర్షాలతో ఈ క్రీడా ప్రాగణంలోకి వేళ్లే ప్రధాన గేట్ వద్ద భారీ స్థాయిలో నీరు చేరి బురదమయంమైంది. దీంతో ఈ రాణీరుద్రమ దేవి క్రీడా ప్రాగణంలోకి వేళ్ళాలడానికి క్రీడాకారులు, వాకింగ్‌కి వేళ్లే వారు, వ్యయాయమంకు వచ్చేవారు వారు తీసుకచ్చే వాహనాలను గత్యంతరం లేకా రోడ్డకుపై వరకు, తదితర ప్రాంతాల్లో పెట్టి చెప్పులను, షూలను చేతపట్టుకొని ఈ బురదలోంచి క్రీడా ప్రాగణంలోకి వెళ్తున్నారు. ఇప్పట్టికైనా సంబంధిత సింగరేణి అధికారులు వేంటనే స్పందించి ఈ క్రీడా ప్రాగణంకి వేళ్లే ప్రధాన గేట్ వద్ద భారీ స్థాయిలో నీరు చేరి బురదమయంమైనా స్థలంలో మట్టిపోసి రోడ్డును పునరుద్దరించి, అలాగే వర్షంతో అక్కడక్కడా వాకింగ్ ట్రాక్ గుంతలు ఏర్పాడ్డాయని దీనినిపై ప్రత్యేక దృష్టి పెట్టి పునరుద్దరించాలని పలువురు క్రీడాకారులు, వాకింగ్, వ్యయమంకు వేళ్లేవారు ముక్తకఠంతో కోరుతున్నారు.

# బిడ్డకు తల్లి పాలు శ్రేష్ఠం

రామడుగు, ప్రభాతవార్త:




పుట్టిన బిడ్డకు మొదటి గంటలో పట్టించే తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. శనివారం లయన్స్ క్లబ్ గోపాల్ రావుపేట ఆద్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను స్థానిక అంగన్‌వాడీ కేంద్రం 1లో నిర్వహించారు. ఈ సంధర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన కర్ర శ్యాం సుందర్‌రెడ్డి మాట్లాడుతూ బాలింతలు పాప పుట్టిన మొదటి గంటలో పట్టించే ముర్రిపాలు ఎంతో పోషకాలు అందిస్తాయని తల్లులు ఆరునెలల వరకు క్రమం తప్పకుండా తల్లిపాలు త్రాగించాలని, వాటి మూలంగా పుట్టిన బిడ్డకు రోగ నిరోధకు శక్తి పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. పుట్టిన బిడ్డకు రోగ నిరోధకు శక్తి పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. అనంతరం తల్లులకు, గర్భిణులకు, పిల్లలకు లయన్స్ క్లబ్ సభ్యులు పండ్లు పంపిణీ, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చాడ దామోదర్‌రెడ్డి, జోన్ చైర్మన్ కర్ర శ్యామ్ సుందర్‌రెడ్డి, సెక్రటరీ అట్ల శ్రీనివాస్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆయా, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# వేర్వేరుగా ఆచార్యునికి ఘన నివాళులు

రామడుగు, ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్‌కు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మల్హోత్రా స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల ఎంపిపి కవిత, మండల పరిషత్ సిబ్బంది, ఎంపిటిసి సభ్యులు జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు మొక్కలు నాటి నీరు పోశారు. అదే విధంగా మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాలులో విశ్వ బ్రాహ్మణులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్లూరి రాజేందర్, మాజీ సర్పంచ్ పంజాల జగన్మోహన్ గౌడ్, సముద్రాల శ్రీనివాస్ భద్రయ్య, ఆరిఫ్ జవ్వాజి కాంతయ్య, కట్ట రవీందర్, మాధవచారి, మేడారం సత్యనారాయణ, గాలిపెల్లి రాజు, కుమారస్వామి తదితరులున్నారు.

# సబ్‌ఇన్స్‌పెక్టర్ వ్రాత పరీక్షకు మంథని జెన్‌టియూహెచ్ సిద్ధం

రామగిరి-ప్రభాతవార్త




నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సబ్‌ఇన్స్‌పెక్టర్ వ్రాత పరీక్షలో భాగంగా రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీ మంథని జెఎన్‌టి యూహెచ్‌లో మొత్తం 1138 మంది రాయడంకు సిద్ధం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ గల మంథని జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటిలో నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సబ్‌ఇన్స్‌పెక్టర్ ఎంపికకు సబంధించిన వ్రాత పరీక్ష నిర్వహణకు రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ మంథని జెఎన్‌టియూహెచ్‌లో అన్ని ఏర్పాట్లను ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ చేయ్యగా శనివారం గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయన వేంట మంథని సీఐ గడిగొప్పుల సతీష్, రామగిరి ఎస్సై కటికె రవిప్రసాద్‌లు కళాశాల సిబ్బందిలున్నారు.

# తెలంగాణ ఉద్యమంకు ఊపిరే అచార్య జయశంకర్

రామగిరి-ప్రభాతవార్త



నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల కొరిక తెలంగాణ రాష్ట్రా సాధన ఈ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంకు ఊపిరే కొత్తపల్లి జయ శంకర్ అని సర్పంచ్ కొండవేన ఒదేలు యాదవ్ శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామా పంచాయితీ కార్యలయంలో ప్రొపెసర్ కొత్తపల్లి జయ శంకర్ 88వ జయంతి పురస్కరించుకొని, అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులు గ్రామా పంచాయితీ కార్యలయాల్లో వారి చిత్రపటానికి పూలమాల వేసిన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల ప్రజల కొరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా సాధన అని, ఈ రాష్ట్ర సాధనకు ప్రొపెసర్ కొత్తపల్లి జయ శంకర్ ఉద్యమంకు చైతన్యాన్ని ప్రతి ఒక్కరిలో కలిగించి ఊపిరి నింపారని అన్నారు. 1969లో జన్మించిన ఆయన జీవిత చరిత్రలోని ఘట్టాలను, వారు మలి దశ ఉద్యమంలో పాల్గోన్న తీరును వారు స్మరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామాశాఖ అధ్యక్షులు గద్దల శంకర్, నాయకులు వేగొలపు శ్రీనివాస్ గౌడ్, దుద్దిళ్ల రాజు, కొండవేన ప్రభాకర్ యాదవ్, చింతం మహేందర్, పంచాయితి కార్యలయ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎస్‌యూ ఘన నివాళి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని శనివారం శాతవాహన యూనివర్సిటీలో ఆయన చిత్రపటానికి ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేశ్ సంకసాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సార్ ప్రస్థానం తెలంగాణ సాధన కొసమే జరిగిందన్నారు. 2009 సంవత్సరం నుంచి జయశంకర్ సార్‌తో కలిసి తెలంగాణ ఉద్యమంలో పనిచేసే అవకాశం కలిగిందని గుర్తు చేసుకున్నారు. నీళ్ల, నిధులు, నియామకాలే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ఉద్యమాన్ని నడిపిన మహానుభావుడు జయశంకర్ అని కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వరప్రసాద్, వీసి ఓఎస్‌డి శ్రీరంగ ప్రసాద్, ఎం.రతంజ్యోతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.ప్రసాద్, రవీందర్, హరికిషన్, క్యాంపస్ కళాశాలల ప్రధాన ఆచార్యులు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌సార్ మహోన్నత ఉద్యమ శిఖరం

## ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రామారావు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:




తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ 88వ జయంతి సంధర్బంగా కరీంనగర్ పట్టణంలోని విగ్రహానికి శనివారం ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన జయశంకర్ సార్ మహోన్నత ఉద్యమ శిఖరం అని రామారావు కొనియాడారు. అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు సమానంగా అందాలని చాటి చెప్పిన గొప్ప మహనీయుడన్నారు. కొత్తపెల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర మహాత్ముడని ఆయన అభివర్ణించారు. ఆయన కలలు కన్న తెలంగాణ సమాజ అభివృద్ధికి పాలకులు గట్టిగా పాటుపడడమే ఆచార్యకు నిజమైన నివాళి అని తెలిపారు. రాష్ట్ర సమాఖ్య నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, చెన్నమనేని పురుషోత్తం రావు, బుస్సా శ్రీనివాస్, పెండ్యాల రాంరెడ్డి, డాక్టర్ దీపక్‌బాబు తదితరులున్నారు.

# స్పీడ్ బ్రేకర్‌తో ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం

## సరిచేసి ప్రాణాలను కాపాడాలి:రామగిరి ప్రజలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ జెండా చౌరస్తా వద్ద గల స్పీడ్ బ్రేకర్‌తో నిత్యం ప్రయా ణికుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడు తోందని పలువురు ప్రయాణికులు, పరిసరా ప్రాంతంలోని షాపింగ్, నివాసులు ఆరోపి స్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని మంథని-పెద్దపల్లి ప్రధాన రోడ్డు సెంటీనరీ కాలనీ జెండా చౌరస్తా వద్ద ప్రయాణికులకు ప్రమాదాలను అరికట్టడంకు అర్అండ్‌బి అధికారులు గతంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ ప్రస్తుతం ఏర్పాపడకుండా ప్రమాదంగా మారి అనేక ప్రమాదాలు జరుగుతూ ప్రమాదాలకు కేరాఫ్ నిలయంగా మారుతోందని, పలువురు నిత్యం ప్రమాదాలకు గురై చిన్నచిన్న గాయాలతో బయట పడుతున్నారు, ఇప్పట్టికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వాహనదారులకు ఏర్పాడకుండా స్పీడ్ బ్రేకర్‌పై రేడియం (స్టికర్లు) మార్క్ లేకుండా మారి, ప్రమాదాలకు నిలయంగా మారిన స్పీడ్ బ్రేకర్‌ను సంబంధిత అధికారులు స్పందించి సరిచేసి ప్రాణాలను కాపాడుతారో.? లేకా ఎవ్వరి ప్రాణాలు పోతే మాకేంటీ అంటూ చూస్తూ కుర్చుంటారో.? వేచి చూద్దాం.!

**సరిచేసి ప్రాణాలను కాపాడాలి: షాపింగ్ యాజమానులు**

సెంటీనరీకాలనీలోని జెండా చౌరస్తా వద్ద గతంలో రోడ్డు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ఈ స్పీడ్ బ్రేకర్ ప్రస్తుతం వాహ దారులకు, స్థానికులకు, తదిరులకు ఏర్పాడక పోవడంతో అనేక ప్రమాదాలు జరుగు తున్నాయి, ఇటీవలే శుక్రవారం సాయంత్రం ఓ.. వాహదారుకు ఈ స్పీడ్ బ్రేకర్ చాలా ప్రమాదకరంగా మారడంతో పాటు స్పీడ్ బ్రేకర్ ఏర్పాడక పోవడంతో వాహదారు కిందపడి చిన్నచిన్న గాయాలతో బయటపడటం జరిగిందని, ఇలాంటివి అనేకంగా జరిగాయని, ఇప్పట్టికైనా ఎవ్వరి ప్రాణాలను ఈ స్పీడ్ బ్రేకర్ పొట్టన పెట్టుకోక ముందే ఈ స్పీడ్ బ్రేకర్‌ను సంబంధిత శాఖ అధికారులు సరిచేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీకనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు06:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీ నందు శ్రీకనకదుర్గ మైసమ్మతల్లి వారి ఆలయంలో ఏరియా జీఎం జక్కం రమేష్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అమ్మవారిని దర్శించుకొని తల్లి కృపాకటాక్షాలతో అందరూ సల్లంగా ఉండాలి వేడుకున్నారు. ఈ నెల నాలుగు నుంచి 6వ తేదీ వరకు ఆలయంలో చతుర్థవార్షికోత్స వ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ రాజేశ్వరరావు, అధికారులు రవీందర్, భాస్కర్, అవినాష్, ఫిట్ సెక్రటరీ ఇంతియాజ్‌పాషా, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్

పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ శనివారం సందర్శించారు. పదవ తరగతి పరీక్షల్లో ఆరుగురు విద్యార్థినులు 9.8 జీపీఏ సాధించినందుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, మంచి విద్యాబోధన అందిస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాలలో జయశంకర్‌సార్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, తహసీల్దార్ స్వామి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాకుసుమాలకు 'పులిపాటి' చేయూత

చింతకాని ప్రభాతవార్త :


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న వెంకయ్య

మండల పరిధిలో నేరడ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్తు పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పులిపాటి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులిపాటి వెంకయ్య శనివారం ఆర్థిక ప్రోత్సాహకం అందించి చేయూత నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుండే సేవాదృక్పధం అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థీ నైతిక విలువలను పెంపొందించుకుని సమాజానికి తమ గ్రామానికి ఉపయోగపడాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ కుటుం బానికి, గ్రామా నికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షిం చారు. అనంతరం ఒకట వ తరగతి నుంచి పదో తరగతి వరకూ చదువు తున్న విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకు విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందించారు. వీటితో పాటు ఉత్తమ విద్యార్థులకు డిక్షనరీలను అందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉస్సేన్ మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన గ్రామానికి ఎదో చేయాలన్న తపన ఉండటం అభినందనీయమని అన్నారు. పాఠశాల విద్యార్థులకు దాదాపు 25వేల రూపాయలు ఖర్చు చేసి వారిని మరింత ఉత్సాహ పరుచుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థీ వెంకయ్యను స్ఫూర్తి తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది వెంకయ్య దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ, పులిపాటి ఫౌండేషన్ సభ్యులు కమలమ్మ, సాయిశ్రీ కీర్తి, సందీప్, పులిపాటి వీరభద్ర, లక్ష్మయ్య, సందీప్ పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేత

# విపత్తు సమయాల్లో దాతలు ముందుకు రావాలి

**-వరద ముంపు గ్రామాల్లో పర్యటించిన ఆర్‌టీఐ కమీషనర్ శంకర్‌నాయక్**

**-ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా నిర్వహించాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వరదలు, విపత్తు సమయాల్లో నిర్వాసితులైన ప్రజలకు అండగా ఉండి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆర్‌టిఐ కమీషనర్ శంకర్‌నాయక్ అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని గోదావరి వరద ముంపుకు గురైన గంగోలు, సున్నంబట్టి డబుల్‌బెడ్‌రూం కాలనీలలో శనివారం ఆయన పర్యటించారు. వరద బాధిత కుటుంబాలను పరామర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సేవా ఫౌండేషన్ కన్వీనర్ రవినాయక్, ప్రముఖ న్యాయవాది వసంత్‌కుమార్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను కమీషనర్ శంకర్ నాయక్ చేతులమీదుగా బాధిత కుటుంబాలకు అందించారు. సుమారు 160 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. తొలుత కమీషనర్ శంకర్‌నాయక్ గంగోలు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సందర్శించారు. అనంతరం ఇటీవల వరదలకు భారీగా నష్టపోయిన సున్నంబట్టి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలతో మాట్లాడి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని, లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మెనూ, విద్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. అనంతరం కే.రేగుబల్లి పాఠశాలలో విద్యార్థులతో కలిసి కమీషనర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ముత్యాలరావు, ఆర్‌ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్యలతో పాటు తెరాస మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, సోడే తిరుపతిరావు, మడకం రామారావు, తెల్లం రామకృష్ణ, జుంజురి లక్ష్మి, ధన్నిన అప్పారావు, జోయం సుబ్బారావు, పాయం వెంకటేశ్వర్లు, కెల్లా శేఖర్, జుంజురి జైసింహా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య జయశంకర్ 88వ జయంతి వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి, పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంత కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపించిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ సార్ అని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్‌రాజ్ అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ 88వ జయంతి కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా పాల్గొని, ఐటిడిఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన



చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది 1969వ సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ ఇటు ప్రజలకు యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ చేసిన కృషి ఫలితంగా ప్రజల ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అదేవిధంగా హనుమకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్‌ను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భీమం, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఎస్‌వో సురేష్‌బాబు, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో**

స్థానిక టిఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ కటుకూరి నాగభూషణం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించు కుని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జయశంకర్‌ను తెలంగాణ ప్రజలకు, తెలంగాణ జాతికి ఎనలేని సేవ చేశారని, అందుకనే ఆయన తెలంగాణ పితామహుడని కొనియాడారు. అనంతరం జనరల్ సెక్రటరి గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ .. ఆచార్య జయశంకర్ తెలంగాణ తొలి ఉద్యమకారులలో మొట్టమొదటివాడని తెలంగాణ ఉద్యమానికి అశాంతం చివరి వరకు దశ దిశ నిర్దేశించిన ఒక దిక్సూచి వంటివాడని, ఆయనను ప్రతి తెలంగాణ పౌరుడు గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావుతో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాషా, అవద్ద గాంధీ, లింగమూర్తి, రవీందర్, అంజిబాబు, పుల్లారావు, హరి, సీతారామారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

కార్పొరేషన్ ఆగస్టు 6 ప్రభాతవార్త

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్‌హసన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్. సాగర్‌ల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత అఫ్జల్‌హసన్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఉద్యోగులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్‌హసన్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా ఖ్యాతి గాంచిన జయశంకర్ స్వరాష్ట్ర సాధన ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావజాలాన్ని రగిలించటానికి, కేసీఆర్‌కు మార్గదర్శకత్వం వహించిన ఘనత ఆచార్య జయశంకర్‌దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నందగిరి శ్రీను, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాస్ జ్యోతి, వెంకటరెడ్డి, రామకృష్ణ, పురుషోత్తంరెడ్డి, హబీబ్, రామారావు, సత్యనారాయణ, ప్రకాష్, ఎల్.గోపాలరావు,



అశ్వినిరెడ్డి, స్వప్న, చంద్రశేఖర్, బంగారయ్య, రహీం, స్పోర్ట్స్ టౌన్ సెక్రటరీ ప్రసాద్, బుద్ద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

కార్పొరేషన్ ఆగస్టు 6 ప్రభాతవార్త



నాలుగు కోట్ల మంది ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ధ్వంసలాపురం సర్కిల్ వద్ద గల జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర రవాణాశాఖ మాతాత్యులు పువ్వాడ అజయ్‌ఖుమార్, కలెక్టర్ వి.పి.గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహారా, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్, ఉద్యమకారులు బమ్మెర రామ్మూర్తి, సుడా డైరెక్టర్ ముక్తార్, కమర్తపు మురళి, 23వ డివిజన్ అధ్యక్షులు షేక్ ఇలియాజ్‌పాషా, కార్యదర్శి జి.వి.వి.ఎల్.నర్సింహారావు, ఆసీఫ్, సమీ, తదితరులు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు తెలిపారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడి నీళ్లు, నిధులు నియామకాల గురించి తెలియజేశారన్నారు. వారియొక్క స్ఫూర్తితో కేసీఆర్ తెలంగాణ సాధించి వారి ఆశయాలను సాధించటం కోసం కృషి చేస్తున్నారన్నారు. బంగారు తెలంగాణ సాధించటంలో కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

## వరద బాధితులకు ఈత మిత్రుల చేయూత

స్తంభాద్రి ఆగస్టు 6 ప్రభాతవార్త



భద్రాచలం గోదావరి వరద బాధితుల సహాయార్థం శనివారం ఖమ్మం లెఫ్ట్ కెనాల్ స్విమ్మర్స్ అసోసియేషన్ సౌజన్యంతో సుమారు రూ.1.25,000 విలువ కలిగిన దుప్పట్లు, చీరలు, మొత్తం 300 ప్యాకింగ్‌లు వరదతో దెబ్బతిననటువంటి భద్రాచలం సమీపంలోని తూరుబాక, బండారుగూడెం గ్రామాల ప్రజలకు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా లెఫ్ట్‌కెనాల్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్విమ్మింగ్ మిత్రులు సామాజిక సేవలో ఎల్లప్పుడు ముందు నిలవడం గొప్ప విషయమన్నారు. సీనియర్ స్విమ్మర్ వేగనాటి లక్ష్మయ్య, బోజెడ్ల ప్రభాకర్‌రావు, జి.వెంకటాచారి, మండెపూడి సత్యనారాయణ, మంకెన శ్రీనివాసరావు, కమర్తం గోపాలరావు, బారీ శ్రీను, సి.హెచ్.నరసింహారావు, శేఖర్, బండి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ సిద్దాంత కర్త, ఆరుదశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి శయశంకర్ జయంతి వేడుకలను ఎస్.ఆర్.బి.జి. ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ జాకీరుల్లా ఆధ్వర్యంలో జరిగాయి. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను, దార్శనికతను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.ఎస్.ఎస్. రత్నప్రసాద్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ జ్వరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

### మెడికల్ క్యాంపులో నున్నా నాగేశ్వరరావు

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 6



ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ఖమ్మం జిల్లాలో వేగంగా వ్యాప్తి చెందుతున్న సీజనల్ జ్వరాలపై దృష్టి సారించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ టూటౌన్ కమిటీ, బివికే కమిటీ ఆధ్వర్యంలో మంచికంటి హాల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మందులు పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్థాయి పిహెచ్‌సిలలో డాక్టర్లను, నర్సులను అందుబాటులో ఉంచి తగిన మందులు ఉండాలని డిమాండ్ చేశారు. ఎక్కడికి అక్కడ మండల కేంద్రంలో వైద్య సేవలకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రధానంగా మెడికల్ టెస్ట్‌లు కూడా మండలం హెడ్‌క్వార్టర్స్‌లో ఉచితంగా చేసే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో డబ్బులు అక్రమంగా వసూలుపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రముఖ డాక్టర్లు డాక్టర్ హర్షతేజ, సి.భారవి, కొల్లి అనుదీప్, జి.రాజేష్, పి.సుబ్బారావు తదితర డాక్టర్లు రోగులను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, నాయకులు వై.శ్రీనివాసరావు, నర్రా రమేష్, పి.ఝాన్సీ, శివనారాయణ, జె.వెంకన్నబాబు, రామారావు, వాసిరెడ్డి వీరభద్రం, నాగేశ్వరరావు, కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 6 ప్రభాతవార్త



ఖమ్మం త్రివేణి పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌లు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితకాలమంతా తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం పోరాడడం, ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను లెక్కలతో సహా వెల్లడించటం, లక్ష్యసాధన కోసం ప్రతి ఒక్కరితో కలిసి సాగడం ప్రొఫెసర్ జయశంకర్ ఆచరణలో చూపెట్టారని తెలిపారు. కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సిఆర్ఓ మురళీకృష్ణ, అకడమిక్ ఇంఛార్జి యం.డి.ముస్తఫా, కిడ్స్ ఇంఛార్జి ఆర్.శ్రీదేవి, క్యాంపస్ ఇంఛార్జి జి.ఛార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఛార్జి కె.సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతి

ఖమ్మం వైద్యవిభాగం ఆగస్టు 6 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.మాలతి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జన్మించి కాలేజీ ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అనేక ఉద్యమాలలో పాల్గొని ప్రజలను చైతన్యవంతులుగా చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆయన ఎంతో కృషి చేశారని అలాగే క్రమశిక్షణతో మెలిగి సమసమాజం కోసం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరం కలిసి మన వైద్య ఆరోగ్యశాఖకు మంచిపేరు తీసుకు రావాలని వారికి కేటాయించిన విధులను క్రమశిక్షణతో చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సైదులు ప్రోగ్రాం అధికారి, పరిపాలనా అధికారి రవీంద్రనాథ్, సూపరింటెండెంట్ రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఆచార్య జయశంకర్

కార్పొరేషన్ ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఆచార్య జయశంకర్ అని వైఎస్సార్ టీపీ ఖమ్మంజిల్లా అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన తొలిదశ, మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని కొత్తూరు కూడలిలో ఉన్న జయశంకర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమంలో జయశంకర్‌ది అలుపెరుగని పోరాటమని, జైతెలంగాణ అని మొట్టమొదట నినదించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నగర అధ్యక్షులు అప్పిరెడ్డి, ఆలస్యం సుధాకర్, మర్రి శ్రీనివాస్, రాజవర్ధన్‌రెడ్డి, గంగరాజు, ఎస్.సుధాకర్, పి.సురేష్; బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## రైతువ్యతిరేక విధానాలతో సంక్షోభంలో వ్యవసాయరంగం

### అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య

ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 6




అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరిగింది. ఆర్.శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లనే వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రాబోయే కాలంలో మరింత సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అకాల వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. వాణిజ్య పంటలు వేసిన రైతులు గతం కంటే రాబోయే రోజుల్లో మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దాని నివారణకు ప్రభుత్వం బాధ్యత వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ చెల్లించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేసి, ధరల పెరుగుదలపై నియంత్రణ లేకపోవడం వల్ల ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రైతాంగం పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నచందంగా మారిందన్నారు. ఈ సమావేశంలో అకాల వర్షాలకు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని, రైతు రుణమాఫీ మొత్తాన్ని అమలు చేసి కొత్త రైతాంగానికి రుణాలు అందించాలని, రైతాంగం పంటలకు బీమా ప్రీమియాన్ని చెల్లించి రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7 నుండి 14 వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు అర్జున్‌రావు, బందెల వెంకయ్య, కుర్రా వెంకన్న, వీర్ల వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## తల్లిపాల వారోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు06:*




ప్రపంచ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మణుగూరు సెక్టార్‌లో శివాజీనగర్, మణుగూరు-4 అంగన్‌వాడి కేంద్రాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో కాంతమ్మ, సూపర్ వైజర్ సుశీల, వెంకటేశ్వర్లు, స్వర్ణలత, జయవాణి, భద్రమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌సార్ ఆశయ సాధనే లక్ష్యంగా నడవాలి

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస**

**- బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు06:*



మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో శనివారం పీవీ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపితా మహోపాధ్యాయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు తొలుత ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చిత్ర పట్టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ తెలంగాణ సమాజం జయశంకర్‌సార్ అశయ సాధనే లక్ష్యంగా ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు కోటా శ్రీనివాసరావు, డి. వీరభద్రయ్య, వర్మ, కాపా శివాజి, సీహెచ్‌వీ రెడ్డి, సీహెచ్ అశోక్, కేవీ రమణ, నాగెల్లి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, ఎన్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాంబేకాలనీ-కూనవరం రోడ్డు అభివృద్ధిచేయాలి

**- మణుగూరు ఏరియా జీఎంకు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు06:*



మండలంలోని బాంబేకాలనీ నుంచి కూనవరం రైల్వేగేటు వరకు రోడ్డు అభివృద్ధి పనులు నిర్వహించాలని, కూనవరం పంచాయతీలోని పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావులు శనివారం మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ప్రధాన సమస్యలపై ఏరియా జీఎం సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కూనవరం రోడ్డుకు, కోడిపుంజులవాగుపై వంతెన నిర్మాణాన్ని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ద్వారా సీఎస్ఆర్ నుంచి దసరాలోపు నిధులు మంజూరుచేస్తామని హామీనిచ్చినట్లు వారు తెలిపారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**- ఏటీప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగా రవిబాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు06:*



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీప) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగా రవిబాబు కోరారు. ఆయన శనివారం సాంబాయిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అసోసియేషన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 1982 ఆగస్టు 9న జనీవాలో అటవీవనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26మంది స్వతంత్ర్య మానవహక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని జరిపిందన్నారు. ఈ సమావేశంలో 140దేశాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీల కోసం కూడా ఒకరోజు ఉండాలని కోరారన్నారు. దీంతో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందన్నారు. ఈ నెల 9న మణుగూరు మండలం హనుమాన్‌టెంపుల్ కూడలిలో ఆదివాసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం, భారీర్యాలీ ఉంటుందని, ఆదివాసీతెగలకు సంబంధించిన పెద్దలు, ఉద్యోగులు, మేధావులు, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటర్ కోరెం శ్రీను, మండల కార్యదర్శులు సోలం బాబు, తోలెం నాగేశ్వర రావు, పాయం సూర్య నారాయణ, పాయం వెంకటేశ్వర్లు, ఇర్పా గణేష్, సోయం సీతారత్నం, పూనెం బాలరాజు, సనపా కృష్ణ, కొమరం కృష్ణమూర్తి, మోకాళ్ల విష్ణు, రేగా సునీత, కొట్టెం ముత్తయ్య, కణితి రాంబాబు, తెల్లం వరలక్ష్మి, ఈసం బ్రహ్మయ్య, ఇర్పా రామకృష్ణ, పూసం అరుణకుమారి, సోలం ఇందిర, సోడె రుక్మిణి, గుండి సునీత, సున్నం పార్వతి, పూనెం లక్ష్మీకాంతం, ఈసం సమ్మయ్య, బండారి సుజాత, ధనసరి రాధ, బండ్ల విజయలక్ష్మి, కారం కొండాయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు06:*





ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా ఎందరో ఉద్యమకారుల్లో చైతన్యం స్ఫూర్తిని నింపిన పోరాట యోధుడు, తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపితా మహోపాధ్యాయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతిని శనివారం మణుగూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వం కార్యాలయాల్లో, మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో పెద్దసార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చిత్ర పట్టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అచార్య జయశంకర్‌సార్ అని, అందరం పెద్దసార్ అశయ సాధనే లక్ష్యంగా ముందుకు నడవాలని, కలసి కట్టుగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వేముల లక్ష్మయ్య, గణేష్, ఆవుల నర్సింహారావు, బాబుజానీ, ముద్దంగుల కృష్ణ, శ్రీను, గన్నెర్ల మల్లిఖార్జున్‌రావు, డి.రమా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అవగాహన

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు06:*



మండలంలోని సాయినగర్ గ్రామంలో శనివారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి జ్వరాలు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా శుభ్రంచేసుకోవాలని సూచించారు. దోమ తెరలు తప్పనిసరిగా వాడాలని, వాటర్‌ట్యాకులు, తొట్లు, డ్రమ్ములు, కొబ్బరిబోండాలు, సీసాలు దూరంగా పడేయాలన్నారు. అనంతరం ప్రతిఇంటిని సందర్శించి జ్వరసర్వే నిర్వహించి రక్తనమూనాలు సేకరించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, సూపర్‌వైజర్లు జానకీ, రామ్‌ప్రసాద్, సుమ, కృష్ణవేణి, శైలజ, లక్ష్మి, భవాని, దుర్గ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో వీఆర్‌ఏల నిరసన

*పినపాక, ఆగస్టు 6, ప్రభాతవార్త:*



రెవెన్యూశాఖలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వీఆర్‌ఏలు తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని గత 13 రోజుల నుంచి చేస్తున్న నిరసన దీక్షా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో గల ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని జయశంకర్ చిత్ర పటానికి అందజేయడం జరిగింది. వీఆర్‌ఏలు కొండయ్య, రోశయ్య, జగదీష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకుసుమం శ్రీవల్లికి యెక్కటి ఆర్థికసాయం

*అశ్వాపురం, ఆగస్టు06, ప్రభాతవార్త:*



చింతిర్యాల పంచాయితీలోని కట్టంవారిగూడెంకు చెందిన కట్టం శ్రీవల్లి నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ, ఆమె పెదనాన్న వుంటూ చదువులో రాణిస్తూ, ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్‌లో, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో ఎస్టీ కేటగిరిలో 23వ ర్యాంక్, ఓపెన్ కేటగిరిలో 1231వ ర్యాంక్ సాధించింది. ఆమె ప్రతిభను గుర్తించిన చింతిర్యాల గ్రామానికిచెందిన యెక్కటి సత్యనారయణరెడ్డి శ్రీవల్లి ఉన్నత చదువులకు తన వంతు సాయంగా శనివారం 5వేల రూపాయల నగదును అందజేశారు. చింతిర్యాల సర్పంచ్ కల్లూరి లక్ష్మణ్, తెల్లం వీరభద్రం, కట్టం రాంబాబు, లంక నాగేశ్వరరావు, కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇల్లెందు పురపాలకంలో ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్థానిక పురపాలకం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వజ్రోత్సవ వేడుకల సంబురాలను ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీవరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 8వ తేదీన కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఈ వేడుకలను ప్రారంభిస్తారన్నారు. 9వ తేదీన పురపాలక మండలి పర్యవేక్షణలో రిసోర్స్‌పర్సన్స్, వార్డు అధికారుల ద్వారా ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ, 10వ తేదీన వజ్రోత్సవ వన



మహోత్సవం సందర్భంగా 6వ వార్డులోని మామిడి చెట్ల బడివద్ద 75 ఆకారంలో పాలకమండలి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, 11వ తేదీన పురపాలక కార్యాలయం నుంచి జగదాంబ సెంటర్ వరకు 2కె రన్, 12వ తేదీన రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని కార్యాలయంలో త్రివర్ణ రాఖీలతో పండుగను జరుపుకోవడం, 13వ తేదీన విద్యార్థులు, యువకులు, మహిళలు సామాజిక వర్గాలతో కలసి వజ్రోత్సవ ర్యాలీ, 14వ తేదీన పాలకమండలి ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణ, 15వ తేదీన ఇంటింటా జెండా ఆవిష్కరణ, 16న ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం, 17న కార్యాలయ ఉద్యోగులకు ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ, 18న వైద్యశాల, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు పంపిణీ, దేశభక్తిని చాటేవిధంగా ముగ్గుల పోటీలు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురపాలక సమావేశం, అనంతరం 22న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వేడుల ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ అంకుశ్ షావలి, కౌన్సిలర్లు తార, వార రవి, కడకంచి పద్మ, ఆజాం తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

## జయశంకర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం.



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఉమ్మడి పాలనలో తెలంగాణకు జరిగిన నష్టాలను వివరిస్తూ స్వరాష్ట్రం కోసం మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసిన మహనీయుడు ఆఛార్య జయశంకర్ అని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయశంకర్ ఆశించినట్టుగానే స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సబండవర్ణాల సంక్షేమానికి పాటుపడుతూ సకలజనుల అభ్యున్నతిని సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆఛార్య జయశంకర్ కలలను సాకారం చేస్తుందని ఎమ్మెల్యే కొనియా డారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు పులి గండ్ల మాధవరావు, మండల వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకుడు యలమద్ది రవి, నాయకులు గుండా శ్రీకాంత్, పీవీ కృష్ణారావు, ఎల్.కృష్ణ, మురళి, నీలం రాజశేఖర్, ప్రవీణ్, సాహిత్యకుమార్ పాల్గొన్నారు.

## వరద బాధితులందరికి న్యాయం చేయాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

గోదావరి వరదల కారణంగా ముంపుకు గురైన వరద బాధితులంరికి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం రూ.10వేలు వెంటనే విడుదల చేయాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారం పుల్లయ్య అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకారణంగా వచ్చిన వరదల వలన నియోజకవర్గంలో దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాలు అనేక గ్రామాలు మునిగాయని, వరద సహాయం అందరికి రూ.10వేలు ఇవ్వడంలో ప్రభుత్వ అధికారులు సమగ్ర నివేదికను సమర్పించనీ కారణంగా చాలా మంది అర్హులకు పరిహారం అందక ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ఆస్తినష్టంతో పాటు పంట నష్టం కూడా అంచనా కట్టి ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకు ఎక్కడా పంట నష్టం గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదని విమర్శించారు. అనేకమంది చిన్న, సన్నకారు రైతులు పంట నష్టపోయారని అన్నారు. అటువంటి రైతులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో బ్రహ్మాచారి, గడ్డం స్వామి, మర్లపాటి రేణుక, యలమంచి వంశీ, మర్మం చంద్రయ్య, సున్నం గంగ, వెంకటరామారావు, మచ్చా రామారావు, సమ్మక్క, నాగమణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ జూనియర్ కళాశాలలఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చిన్యా మాట్లాడుతూ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మాచారిగా జీవించారని కొనియాడారు. ఎన్ఎస్ఎస్, పీవో భద్రాచలం పి.ఆనంద్‌బాబు మాట్లాడుతూ తెలంగాణకు జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని ఆయన తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన ఒక మహోన్నత వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం మొదలుపెట్టి ఆ ఉద్యమానికి ఊపిరి పోసి అవిరల కృషి సల్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవో జీ.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు ఎన్.ఎస్‌కుమార్, డి.శ్రీనివాస్, ముకుందం నరేష్, శివ, సాహితి, జరీనా భేగం, డి.శ్రీనివాసు, జూనియర్ అసిస్టెంట్లు, లక్ష్మయ్య, ఉమా ఆదిలక్ష్మి, మున్ని, గోరిమ, హుస్సేన్, నాగేశ్వ రరావు, పాల్గొన్నారు.

## గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోపాలపురం నందు జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాన్‌సింగ్ మాట్లాడుతూ .. తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ పితామహుడు జయశంకర్ అని, తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆ జన్మ బ్రహ్మాచారిగా జీవించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నింటి నిలిచిన మహానీయుడు జయశంకర్ అని అన్నారు.

## వరద బాధితులకు దుస్తులు పంపిణీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఇటీవల గోదావరి వరదల వలన ముంపుకు గురైన తూరుబాక, బండారుగూడెం గ్రామాలలో బాధిత కుటుంబాలకు ఖమ్మం లెఫ్ట్ కెనల్ స్విమ్మర్స్ అసోసియేషన్ సహకారంతో చీరలు, దుప్పట్లు, టార్పాళ్ళను బాధిత కుటుంబాలకు అందించారు. మందపాటి సుధాకర్‌రెడ్డి, పిఏసీఎస్ ఛైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, చేతులమీదుగా సుమారు రూ.1.25లక్షల విలువ చేసే దుప్పట్లు, చీరలను బాధిత కుటుంబాలకు అందించారు. 300ల ప్యాకింగ్‌లలో ఉన్న దుస్తులను బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వెంకటేశ్వరరావు, సీనియర్ స్విమ్మర్స్ వేగనాటి లక్ష్మయ్య, బి.ప్రభాకర్, జీ.వెంకటాచారి, ఎం.సత్యనారాయణ, ఎం.శ్రీనివాసరావు, బండి సుధీర్, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు పురపాలక కార్యాలయంలో ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని జయశంకర్ విగ్రహానికి ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావలి, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొ.జయశంకర్ తెలంగాణ ఉద్యమసమయంలో ఎంతగానో పనిచేశారన్నారు. తెలంగాణ ఆవిర్భావ విషయంలో జయశంకర్ పాత్ర ఎంతో కీలకమన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమని ముఖ్యమంత్రి కేసీఆర్ జయశంకర్ ఆశయాల కోసం చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీలను రద్దు చేయాలి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

సింగరేణిలో 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని అనారోగ్య, కుటుంబ సమస్యలతో విధులకు గైర్హాజరైతే యాజమాన్యం పెనాల్టీలను విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుని వెంటనే రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం సీహెచ్‌పీ వద్ద ఏర్పాటు చేసిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టప్రకారం కార్మిక సంఘాలు చేసే సమ్మెలకు సైతం పెనాల్టీలు విధించడం చట్టవిరుద్ధమన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకేమో ఎటువంటి పెనాల్టీలు లేవని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాంట్రాక్టు కార్మికులకు విధించే పెనాల్టీలను వెంటనే రద్దుచేసి కార్మికులపై ఆర్థిక భారం లేకుండా చూడాని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సాయి, లక్ష్మణ్, రాములు, బాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ప్రధాత ప్రొ.జయశంకర్ అని ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ భానుప్రకాశ్ అన్నారు. శనివారం కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్‌గా, రిజిస్ట్రార్‌గా, కాకతీయ యూనివర్సిటీ వైస్-చాన్స్‌లర్‌గా, ప్రభుత్వ సలహారాలుగా ఎన్నో పదవులను అలంకరించారన్నారు. తెలంగాణలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ తెలంగాణ ఆవశ్యకతపై అనేక మందిలో స్ఫూర్తిని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, అధ్యాపక, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో గోడ పత్రికలు ఆవిష్కరణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

'బామ్‌సేఫ్' ది ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, రాష్ట్రీయ మూలనివాసి సంఘ్ ఆధ్వర్యంలో ఈనెల 9న హన్మకొండ, వరంగల్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మహాసభ గోడ పత్రికల్ని తుడుందెబ్బ మద్దతు తెలుపుతూ శనివారం కొమరంభీం విగ్రహం వద్ద ఆవిష్కరించారు. మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏహెచ్‌పీఎస్ తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, భామ్‌సేఫ్ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఆల్ ఇండియా ప్రజా లేబర్ పార్టీ నాయకుడు భట్టు శ్రీనివాస్, జిల్లా ఎహెచ్‌పీఎస్ తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి వట్టం కన్నయ్య, నాయకులు దనసరి రామ్మూర్తి, ఈసాల రామచంద్రు, వీరన్న, సూర్నపాక రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీలో జయశంకర్ జయంతి వేడుకలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు ఆఛార్య జయశంకర్ జయంతిని శనివారం ఇల్లెందులోని సెర్ప్, ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐకేపీ ఏపీఎం దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన వ్యక్తి జయశంకర్ అని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తితో తీసుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నరసింహారావు, లాలయ్య, కొమ్మాలు, రాంబాబు, సంపత్, మూర్తి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శంకర్, మండల సమాఖ్య ఓబీలు సౌజన్య, కోశాధికారి, కార్యదర్శి, వీవోఏలు పాల్గొన్నారు.

# దాతల స్ఫూర్తితోనే పాఠశాలల అభివృద్ధి:ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అందించే సహాయ సహకారాలతో పాటు దాతలు అందించే విరాళాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత మెరుగు పడతాయని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంకు చెందిన టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలోని పూర్వ విద్యార్థులు తమవంతు విరాళంగా ఎంతో కొంత



నిధులు అందజేస్తూ పాఠశాల నిధులతో పాటు సహకారాన్ని అందిస్తే మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. స్థానిక విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ప్రస్తుత పరిస్థితుల్లో కలుషితమైన మంచినీటితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడినట్లే అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన ప్రతీ ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావల్సిన అవసరం ఎంతైనా ఉందని మరోసారి గుర్తుచేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే మెచ్చాను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంఇఓ పి కృష్ణయ్య, జూపల్లి రమేష్, సర్పంచ్ అట్టం రమ్య, హెచ్ఎం వెంకయ్య, అమృతకుమారిలతో పాటు పూర్వ విద్యార్థులు కట్టా సుబ్బారావు, మాసాబత్తుల రాము, ధనలక్ష్మి, వేముల శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దమ్మపేట

**-చిరు జల్లులకే ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం -శాశ్వత పరిష్కారానికి నోచుకునేదెప్పుడో.!!**

**దమ్మపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దమ్మపేట అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టిమిట్టాడుతుంది. దమ్మపేటలో దాదాపు 12వేలకు పైగా జనాభా ఉండగా పట్టణంలో 13కు పైగా ప్రధాన వీధులు ఉన్నాయి. దమ్మపేట పంచాయతీలో 13వార్డు



సభ్యులు ఉండగా ఇద్దరు ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. మండలంలో ఓ పామాయిల్ ఫ్యాక్టరీ, సిరులు కురిపించే పంట పొలాలు, ప్రభుత్వ గురుకులాలు ఉన్నప్పటికి మండల కేంద్రం మాత్రం అభివృద్ధికి నోచుకోక కొట్టిమిట్టాడుతుంది. దమ్మపేటలో కొద్దిసేపు వర్షం పడితే చాలు పలు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. గత రాత్రి కురిసిన వర్షంతో



పలుచోట్ల నీరు నిలిచిపోవడంతో దమ్మపేట వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా అప్పగుంట చెరువు నుండి వచ్చే వరద నీరు కాలువ చెత్తాచెదారంతో పొంగడంతో సమీపంలో నివశించే వారు ఇక్కట్లు పడుతున్నారు. ఇక్కడ శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా దమ్మపేట షాదీఖానా నీటమునగగా ఆ ప్రాంతం వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సి ఉంది. మోడల్ కాలనీలోని ఖబరిస్థాన్ నీట మునిగింది. కొత్తపేటలో ఎగువ ప్రాంతం నుండ వచ్చే నీటిని లింక్ డ్రైనేజీ నిర్మించి మెయిన్ రోడ్ డ్రైనేజీలు అనుసంధానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవన్నీ ఒకరోజులో అయ్యేవి కాకపోయినప్పటికి దశల వారీగా వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తే దమ్మపేట వాసులకు భవిష్యత్ ఇబ్బందులు ఉండవనేది నిపుణుల వాదన. అంతే కాకుండా దమ్మపేట సుందరీకరణ విషయంలో కూడా వెనకబడిందనే చెప్పవచ్చు. మండల కేంద్రమైన దమ్మపేటకు మారుమూల ప్రాంతాల నుండి



నిత్యం పలువురు పలు రకాల పనులపై వస్తుంటారు. వ్యాపారపరంగా అన్నిరకాలుగా అందుబాటులో ఉండగా దీనికి సుందరీకరణ తోడైతే చూడముచ్చటగా ఉంటుంది. ఇందుకు గాను స్థానిక ప్రధాన సెంటర్‌లో డివైడర్ ఎత్తుపెంచి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని పలువురు కోరుతున్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళులు



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ 89వ జయంతి వేడుకలను మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిరన్వహించారు. కాగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంఇఓ కృష్ణయ్య, సర్పంచ్ అట్టం రమ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు ముబారక్ బాబ, ఎస్ఐ చల్లా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా హరీష్

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా వరుసగా రెండవ సారి తోకల హరీష్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షునిగా హరీష్, కార్యదర్శిగా నాగబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## ఘనంగా మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవ వేడుక

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజలు, అలంకరణలు చేశారు. పలువురు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.




## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు:ఎంఇఓ

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమానులు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంఇఓ పి కృష్ణయ్య అన్నారు. అశ్వారావుపేటలోని సూర్య స్కూల్, జవహార్ విద్యాలయం, గౌతమి స్కూల్‌లను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు, తరగతుల వారీగా వసూలు చేస్తున్న ఫీజుల



వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల వివరాలు ప్రదర్శింపచేయాలని యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాల కౌంటర్‌లు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయవద్దని అన్నారు. బోధనా ఫీజులు, పరీక్షా ఫీజులు తప్ప ఇతర అంశముల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఎలాంటి అధిక ఫీజులు వసూళు చేయవద్దని ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**దమ్మపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తపేట1 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ రోగనిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఏ విధంగా తోడ్పడతాయో వాటి విశిష్టతను గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమన్నారు. ఆరు నెలల వరకూ తప్పకుండా ముర్రిపాలు ఇవ్వాలని అన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక పదార్థాలను, ఇతర సలహాలను గర్భిణీలు, బాలింతలు పాటించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ బి శ్రీదేవి, వైద్యాధికారిని డాక్టర్ మాధురి, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, అంగన్‌వాడీ టీచర్‌లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
ఎఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, సున్నం నాగమణిలు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువులపై జిఎస్టీ ఎత్తివేయాలని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూసి పాండురంగ, తుమ్మ రాంబాబు, ఎస్‌కె పాషా, చిన్నశెట్టి రామకృష్ణ, మరియమ్మ, ప్రసాదరావు, రాజేష్, దుర్గారావు, జల్లిపల్లి దేవరాజ్, మంగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సేవలు మరువలేనివి



**కారేపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిద్ధాంతకర్తగా ప్రజల సమస్యలను తమ పదజాలంతో చైతన్యవంతం చేసిన ఆచార్య జయశంకర్ సేవలు మరువలేనివని ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, మండల తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలు అన్నారు మండల తెరాస కారా ్యలయంలో శనివారం మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న ఆద్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రజలను చైతన్యవంతం చేసే క్రమంలో ఎన్నో స్ఫూర్తి దాయక వ్యాసాలను అందించిన మహనీయుడు జయశంకర్ అని అన్నారు. ఏ ఆశయాలతో జీవించారో ఏ ఆశయ సాదనకోసం పోరాటం చేసారో ఆ పోరాట స్పూర్తి, ఆశయాలను తెలంగాణ బిడ్డలుగా మనమంతా వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, రైతుబంధు మండల కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, ఆదెర్ల స్రవంతి, సీనియర్‌నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల బిసిసంఘం అధ్యక్షులు పిన్ని వెంకటేశ్వర్లు, సొసైటీ డైరక్టర మర్సకట్ల రోశయ్య, కో ఆప్షన్‌సభ్యులు ఎండి హనీఫ్, షేక్ మజీదుపాషా, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కోటి నాయక్, షేక షఫీ, సొసైటీ డైరక్టర్ డేగల ఉపేందర్, తొగర శ్రీను, బానోతు వీరన్న (చక్రం), మండల కోఆర్డినేటర్ రాంకిషోర్‌నాయక్ పాల్గొన్నారు




## ఎంపిడివో కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు



**కారేపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు శనివారం ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఏ ఆశయాలతో జీవించారో వాటి సాధన కోసం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్ఐ కుశకుమార, ఎంపివో రాజారావు, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, ఆదెర్ల స్రవంతి, ఎండి హనీఫ్, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**వైరా,ఆగస్ట్06,ప్రభాతవార్త:**

వైరాలోని ఎంపిడివో కార్యాలయంలో వైరా మండల ఉపాధ్యాయుల సమక్షలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరా ఎంపిడివో, మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు సభాధ్యక్షులుగా



వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ జయశంకర్ సార్ చివరి రోజుల్లో ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలిందని, తెలంగాణ ఏర్పాటు కళ్ళారా చూడాలని, తర్వాత మరణించాలి అనే వారు అని అనాననరు. జయశంకర్ ఆశయాలను సాదిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగబత్తిని భాస్కర్‌రావు, గరికపాడు హెచ్ఎం చావా శ్రీనివాసరావు, డి.సతన్యనారాయణ, సుధాకర్, గోవర్ధన్‌రెడినడ, రాము, ప్రకాష్, ి యుఎస్ జిల్లా అధ్యక్షులు జివి.సూర్యప్రకాశరావు, రామకృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 88వ జయంతి సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను తెలంగాణ బిడ్డలుగా మనమందరం కూడా వారి ఆశయ సాధన కోసం తెలంగాణ భవిష్యత్తు కోసం కెసిఆర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడిచి బంగారు తెలంగాణ దిశగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మార్కెట్ చైర్మనన బిడికె.రత్నం, వైరా మండలల ఎంపిపి వేల్పుల పావని,



జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జెడ్పీ కోఆప్షన్ లాల్‌మహ్మద్, మండల యువజన అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, దేవస్థానం చైర్మన్ పోలా శ్రీనివాసరావు, పట్టణ నాయకులు మోటపోతుల సురేష్, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, 17వ వార్డు కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, చాపల సురేష్, మెరుగు కృష్ణ, గంజి పెద్ద సైదులు, ు పాల్గొన్నారు.

**శంకర్ సార్ ప్రజల గుండెచప్పుడు**

వైరాలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించి చిత్రపటానికి పూలమాలలు వేసి వేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గం తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచిపోతారని తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. కెసిఆర్ పాలనలో జయశంకర్ సార్ కలలు నిజం అవుతున్నాయని మదన్‌లాల్ పేర్కొన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ఆయన కృషి మరువలేదనిని ఆయన ఆశయాలను యువత



ముందుకు తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వరరావు, కొత్తా వెంకటేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్, బోడపోతుల బాబు, ఆదూరి ప్రేమ్‌కుమార్, దొంతెబోయిన గోపి, ఏనుగు హనుమంతరావు, కొల్లి నాగేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, దుర్గాప్రసాద్, ముత్తమాల విజయరాజు, ఏలూరి నర్సింహారావు, కోసూరి రామకృష్ణ, కారుకొండ బోస్, గౌష్, అప్పారావు, వీరబాబు యాదవ్, వల్లెపు రాము, మడుపల్లి క్రిష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, నల్లమోతు లక్ష్మీనారాయణ, మీటు, ముదిగొండ పుల్లయ్య, కేలోత్ నవీన్, రవి చంద్ర, జాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం



**కారేపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలకు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని జిల్లా టిడిపి అధ్యక్షులు, పార్లమెంటు పార్టీ ఇంచార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అన్నారు. కారేపల్లికి వచ్చిన టిడిపి నేతలు విఆర్ఎలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 రోజులుగా విఆర్ఎలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిసు ్తందని ఆరోపించారు రెవిన్యూ వ్యవస్తలో విఆర్ఎల పాత్ర కీలకమైందని అలాంటి వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం బాధ్యతాయుతంగా అమలుచేయాలని డిమాండ్ చేసారు. అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, పేస్కేలు ను వర్తింపచేయాలని అన్నారు విఆర్ఎల సమ్మెకు టిడిపి సంపూర్ణమద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పోలూరి రామారావు, మన్నే పల్లి వసంతరావు, మండెపూడి శ్రీనివాసరావు, గుత్తా సీతయ్య, దూదిపాళ భాస్కరరావు, కోటేశ్వరరావు, యాకూబ్, కంచి రమేష్‌నాయుడు, కొండలరావు, చిన్ని శ్రీను, విఆర్ఎల సంఘ నాయకులు బాలరాజు, కొండబోయిన జ్యోతిబసు, చెవుల శ్రీను, వెంకటేష్, వెంకన్న, విజయ్ వెంకటి, కళావతి, సత్యనారాయణ, లీలావతి, సుజాత, కవిత, పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రిక, గడియారాలను అందజేసిన సర్పంచ్



**కారేపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక, గడియారాలను శనివారం సింగరేణి మండలం మాదారం పంచాయతీ పరిదిలో సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ అందజేసారు. పంచాయతీ పరిధిలోని 600 కుటుంబాలకు అందజేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, కాసాని లక్ష్మీనారాయణ, కోయిల శ్రీనివాస్, బట్టు సంగయ్య, మాదారం గంగమ్మతల్లి ఆలయ చైర్మన్ జడల వెంకటేశ్వర్లు, జడల నాగేశ్వరరావు

## శేషుకుమార్ సంతాప సభ

**వైరా,ఆగస్ట్06, ప్రభాతవార్త:**



ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి ఖమ్మం నిర్మల్ స్కూల్ కరస్పాండెర్ కీర్తిశేషులు సూర పనేని శేషుకుమార్ ఆకస్మిక మృతి పట్ల ట్రస్టా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైరాలోని ఠాగూర్ విద్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ శేషుకుమార్ మృతి ప్రైవేటు విద్యాసంస్థలకు ముఖ్యంగా బడ్జెట్ స్కూళ్ళకు చాలా బాధాకరమైన విషయం అని, ఈ లోటును భర్తీ చేయలేరని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో జిల్లా కార్యదర్శి కొణతం ఉమాశంకర్, వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కోటగిరి ప్రవీణ్, బోడేపూడి కిరణ్, నర్సింహారావు, జిల్లా నాయకులు హుస్సేన్, బొగ్గవరపు రామచంద్రరావు, వీరారెడ్డి, మతిన్ కాంతారావు, డివిజన్‌లోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు బూమేష్, మాధవరెడ్డి, కోటేశ్వరరావు, జయప్రకాష్, నెహ్రూ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి రెహమాన్‌ను కలిసిన రజిత

**వైరా,ఆగస్ట్06,ప్రభాతవార్త:**



వైరా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్(ఏసిపి) ఎంఎ.రెహమాన్‌ను ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లికి చెందిన పాప పత్తిపాటి ప్రతీక(03) మృత్యువుతో పోరాడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఏసిపి రెహమాన్ వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని గుడిమెట్ల రజితకు అందించారు. పత్తిపాటి గోపి, తనూజ నిరుపేద దంపతుల కూతురు పత్తిపాటి ప్రతీక విజయవాడలోని రెయిన్స్‌చిల్డ్రన్ హాస్పిటల్ నందు లివర్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతుంది. మానవతా దృక్పథంతో దాతలు ఆరినదక సహాయం చేసి తమ పాపను బ్రతికించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఫోన్ నెంబర్9603444859

# జాబితాపై అభ్యంతరాలుంటే తెలపండి



**కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త**

పేద ప్రజలకు ప్రభుత్వం అందించనున్న డబుల్ బెడ్రూం ఇళ్ళ అర్హుల, అనర్హుల జాబితాలో ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా పూర్తి ఆధారాలతో మూడు రోజుల్లోగా తమ కార్యాలయంలో తెలియజేయాలని తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ డబుల్ బెడ్రూం ఇళ్ళ దరఖాస్తుదారులను కోరారు. గత మార్చి నెల 3వ తేదీన డబుల్ బెడ్రూం ఇళ్ళకు ప్రజల నుండి 1267 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయితి కార్యాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి డబుల్ బెడ్రూం ఇళ్ళ కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, తయారుచేసిన అర్హులు, అనర్హుల జాబితాను తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ చదివి వినిపించారు. ఇందులో 209 మంది దరఖాస్తులు అర్హులు జాబితాగా, 1050 మంది దరఖాస్తులు అనర్హుల జాబితాగా ప్రకటించారు. అర్హుల జాబితాను ప్రకటించిన 209 పేర్లను త్వరలోనే డ్రా తీయడం ద్వారా నిజమైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన తెలిపారు. దీంతో అర్హుల జాబితాలో తమ పేరు లేదంటూ కొంద మంది ఆందోళన వ్యక్తం చేశారు. చదవబడిన పేర్లతో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో పూర్తి ఆధారాలతో తమ కార్యాలయంలో తెలియజేయాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఆర్ఐ స్టాలిన్, ఉప సర్పంచ్ రాచమళ్ళ జానకి కుమారి, నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు వెంకటరత్నం, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎస్కె. సైదా, ఎస్కె. అఫ్రోజ్, దయ్యాల కిషోర్, గుండ్ల కోటేశ్వరరావు, మాజీ జట్పిటిసి మేకల కృష్ణ, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరుగట్లలో తల్లిపాల వారోత్సవాలు

**పెనుబల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త**



పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి సెక్టార్ ఏరుగట్ల గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లక్కినేని శ్యామలాదేవి ముఖ్య అతిధిగా హాజరవ్వగా ఏసిడిపిఓ ఎస్కె. మెహరున్నీసాబేగం గ్రామ పరిధిలో గల అంగన్వాడీ టీచర్లు వి. సుశీల, పి. రాఘవమ్మ, ఎస్కె. మీరాభి, ఆయా కె. కృష్ణవేణి, ఎఎన్ఎం, షేక్ ఇస్రాత్ బేగం, ఆశ కార్యకర్త పి. గంగ, విఓ కె. నాగమణి, గ్రామదీపిక జి. జమలావతి పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు నివాళులు



**తల్లాడ, ఆగష్టు 6, ప్రబాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి శనివారం తల్లాడ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి , ఇఓ కె నాగేశ్వరరావులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జయశంకర్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అబ్దుల్ మాలిక్, వేలాద్రి, శ్రీకాంత్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డా కుటుంబం సేవలు అభినందనీయం

**తల్లాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త**

రాజకీయాల్లో దొడ్డా కుటుంబానికి దశాబ్దాల నుండి చరిత్ర ఉందని, 3 ఏళ్లలో ప్రజా ప్రతినిధులను కలుపుకుని అభివృద్ధిలో బాగస్వాములు చేస్తూ 4వ వసంతంలోకి అడుగుపెట్టడం అభినందనీయమని డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు కొనియాడారు. శనివారం ఎంపిపి గా దొడ్డా శ్రీనివాసరావు 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు అబిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం సన్మానించారు రాయల మాటా్లడుతూ దొడ్డా శ్రీను కుటుంబం మొదట్నుంచి రాజకీయాలతో ముడిపడి ఉన్నాడని ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తున్నాడని గుర్తుచేసారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాస రావు మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లపుడూ సిద్ధమేనని ఎంఎల్ఏ సండ్ర, రాయల శేషగిరిరావు సహకారంతో పదవి వరించిందని తనకు ఇంతకాలం సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిదులకు అభినందనలు తెలిపారు. రాజకీయ వ్యవస్థలో దొడ్డా కుటుంబానికి విశిష్ట స్థానం ఉందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డం వీరమోహనరెడ్డి, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, డి వెంకట్‌లాల్,దగ్గుల రఘుపతిరెడ్డి, చల్లా తిరుమలాదేవి, ఎండివో రవీంద్రారెడ్డి, పొట్టేటి సంధ్యారాణి, శీలం శివపార్వతి, శీలం కోటారెడ్డి, షేక్ ఈసూబ్, మూకర ప్రసాద్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్, అన్నెం కళావతి, కొండపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## డిఏపి కొరతతో రైతులు ఇబ్బందులు

### - పట్టించుకోని అధికారులు

**కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త**



కల్లూరు మండలంలోని ఎరువుల షాప్‌ల్లో డిఏపి కొరతతో సుమారు 37550 ఎకరాలు వరి పొలం సాగులో ఉంది. పత్తి, మిర్చి 5 వేల ఎకరాల్లో సాగులో ఉంది. రైతులకు తక్కువ ధరలో దొరికే డిఏపి కొరతతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. డిఏపి ఎరువులు, పంట దమ్ములోనే వేసేది కాబట్టి ఇప్పుడు పంట దిగుబడి ఎకరాకు 40 శాతం దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలతో వ్యవసాయం చేయడమే కష్టమైన ఈ రోజుల్లో, తుఫాన్లతో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్న సమయంలో ఎరువుల కొరత వలన రైతుల నెత్తిన పిడుగుపడినట్లు అయింది. రైతులకు తక్కువ రేట్‌లో దొరికే డిఏపి వల్ల కల్లూరు మండలం ఏఓ రూపని వివరణ కోరగా పై అధికారుల సూచన ప్రకారం వారం రోజుల్లో డిఏపి అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## కొర్లగూడెం రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు



**కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామపంచాయితీ పరిధిలోని రైతు వేదిక నందు సత్తుపల్లి నియోజకర్గ ఉద్యానవన సంచాలకులు మీనాక్షి ఆధ్వర్యంలో కొర్లగూడెం గ్రామ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి అధ్యక్షతన డాక్టర్ బిఎస్.రావు, ఐఓపిఆర్ ఆయిల్‌పామ్ పరిశోధకులు కొర్లగూడెం రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించి మొక్కల్లో నాణ్యతతో పరిమాణాలను బట్టి ఆరోగ్యంగా ఉన్న మొక్కలను పొలాల్లో నాటాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ ఖమ్మం జిల్లా అధికారిణి బి. అనసూయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ కొత్తగూడెం జిల్లా అధికారి మరియన్న, ఏడిహెచ్ఓ అనిత, ఖమ్మం, సత్తుపల్లి డివిజన్ల హార్టికల్చర్ ఆఫీసర్ మీనాక్షి, కొర్లగూడెం ఏఈఓ అనూష, గ్రామ రైతులు పాల్గొన్నారు.






## ఘనంగా ప్రొ॥ జయశంకర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి,ఆగస్టు 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బి. గంగారం 15వ బెటాలియన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెటాలియన్ అధనపు దళాధిపతి ఎ. అంజయ్య పాల్గొని ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సిద్దాంత కర్తగా ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తూ ఒక గురువులా ఉధ్యమాన్ని ముందుకు నడిపించి తొలి దశ, మలి దశ పోరాటానఇకి పునాది వేసిన గొప్ప మహనీయుడని అజయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఎం. ఉదయ భాస్కర్‌రావు, ఎ. నర్సింహారావు, ఆర్ఐలు, పీఆర్ఓలు కె. సాయిబాబు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటి ఇంటి పెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేత



**సత్తుపల్లి,ఆగస్టు 6, ప్రభాతవార్త:**

పొంగులేటి స్వగృహంలో జరగనున్న వివాహ వేడుకల శుభలేఖలను ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ 5వ వార్డుకు వెళ్లి గడపగడపకు అందజేయడంతోపాటు గోడ గడియారాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టా దయానంద్ వెంట 18వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, తోట గణేష్, ఇమ్మనేని ప్రసాద్‌రావు, దొడ్డా శ్రీనివాసరావు, సుంకర వాసు, కమల్ పాషా, టెక్మో కృష్ణారెడ్డి, ఇనూఫ్ సుండ్రు సత్యనారాయణ, గంగాధర్, రహిమున్నీషా, ఆషా, మీరా, బాషా, పద్మ, రాంబాబురెడ్డి , గుప్తా, దొడ్డా హరిప్రసాద్‌రెడ్డి, వరలక్ష్మి, కొత్తపల్లి సత్యం, గరికపాటి జీవన్, శ్రీహరి, కిన్నెర మణి, షఫీ,పాషా, రహీం, సత్తుపల్లి పట్టణ నాయకులు, అభిమానులు, మహిళలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తక్షణమే ' ఇ కెవైసీ ' చేయించుకోవాలి

**వ్యవసాయ శాఖ అధికారి వై. శ్రీనివాసరావు**

**సత్తుపల్లి,ఆగస్టు 6, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండల పరిధిలో 6,700 మంది రైతులు ఉన్నారని, వీరిలో కేవలం 3830 మంది రైతులు మాత్రమే ఇ కేవైసీ చేయించుకున్నారని, మిగిలిన వారు ఇప్పటి వరకు ఇకేవైసీ చేయించుకోలేదని, తక్షణమే చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి వై. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇకేవైసీ చేయించుకోని యెడల తదుపరి విడత జమయ్యే నిధులు కోల్పోతారని ఆయన తెలిపారు. ఈ పథకకంలో ఇకెవైసీ చేయించుకోవడానికి రైతులు ఆధార్ నెంబర్ రిజిస్టర్‌మొబైల్ నెంబర్‌తో స్వయంగా గానీ, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా కానీ లేదా గ్రామంలో మీ సేవా కేంద్రాలలో సంప్రదించి నమోదు చేయించుకోవాలని సూచించారు.

# మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం

## కిమ్స్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ

*తిరుమలాయపాలెం ఆగస్టు 6 ప్రభాతవార్త*

ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య వాతావరణ కాలుష్యం. వాతావరణ కాలుష్యం నుండి పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రైతుబంధు సమితి మండల కన్వీనర్ భద్రాచలం, ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని క్రీడాప్రాంగణం వద్ద హరితహారంలో భాగంగా ఎంపిపి మంగీలాల్‌తో



కలిసి శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ భూమ్మీద ఉండే ప్రతి జీవికి ప్రాణవాయువు అందించే చెట్లను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ధృఢసంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో హరితహారం పేరుతో కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి వాతావరణ సమతుల్యత కాపాడటానికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకున్నారన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి విధి 10 మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్క వృక్షమయ్యే దాకా సంరక్షించాలన్నారు. మానవ మనుడగకు మొక్కలు జీవనాధారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ జయరాం, రిటైర్డ్ అదనపు కలెక్టర్ సురభి సత్తయ్య, ఎంపిటిసిలు అంబేద్కర్, గోళ్ల రేణుక, లింగయ్య, పాప, వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఉపేందర్, కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

# సుబ్లేడు నివాసి షోయబుల్లాఖాన్ గ్రామాన్ని మండలంగా గుర్తించాలి

## ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు వినతి

*తిరుమలాయపాలెం ప్రభాతవార్త*

సాయుధ తెలంగాణ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా పత్రికారంగాన్ని ఎంచుకుని పోరాడితే రజాకార్ల చేతిలో చిత్రహింసలకు గురై ఆయన మరణించటం జరిగింది. ఆ మహానుభావుడు పుట్టిన గడ్డ అయిన సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ శనివారం సుబ్లేడు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ హైదరాబాద్‌లోని కోకాపేటలో ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా



నాయకులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పత్రికా రంగాన్ని ఎంచుకుని పోరాటం కొనసాగించిన షోయబుల్లాఖాన్ జన్మించిన పురిటిగడ్డ అయిన సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయ్యాలని అన్నారు. ప్రస్తుతం మండల కేంద్రంగా ఉన్న తిరుమలాయపాలెం వెళ్లడానికి దూర ప్రాంత గ్రామాల ప్రజలు దాదాపుగా 30 కిలోమీటర్లు ప్రయాణం చెయ్యడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. దశాబ్దాల క్రితం సుబ్లేడే గ్రామం పరిపాలన కేంద్రం (పిర్క)గా అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు కల్గి అర్హతలు కల్గి ఎంతో చరిత్ర కలిగిన సుబ్లేడు గ్రామమును మండలం చెయ్యడం ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో రావడంతో ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయి పరిపాలనా సౌలభ్యం అనుకూలంగా ఉంటుంది అని కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చ అశోక్, గండమళ్ల ఐసయ్య, గండమల్ల కార్తీక్ పాల్గొన్నారు.

## శాంతమ్మ మృతి తీరని లోటు

*కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు అమిరినేని వెంకటేశ్వర్లు మాతృమూర్తి శాంతమ్మ మృతి తీరని లోటని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, సామాజిక సమరసత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్యా శ్రీనునాయక్, జిల్లా నాయకులు జాలె శ్రీనుయాదవ్, వేముల వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు అన్నారు. శనివారం నిర్వహించిన శాంతమ్మ దశదిన కార్యక్రమంలో వారు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శాంతమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హతిరామ్‌నాయక్, ఆ పార్టీ జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, మల్లెంపాటి బసవయ్య, మేకల రామారావు, పేరసాని సందీప్, సర్పంచ్ అజ్మీరా రామదాసునాయక్, మాజీ సర్పంచ్ అజ్మీరా హరినాయక్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు దీవెల రంగయ్య, గండు సాగర్, అజ్మీరా లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, రైతులు, గ్రామస్తులు బైరోజు శ్రీనివాసచారి, పెరుగు సైదులు, జర్పుల రమేష్, నరేష్, నరసింహారావు, కిలారు వెంకటేశ్వర్లు, పోలోజు పూర్ణాచారి శాంతమ్మకు నివాళులర్పించారు.



## ఘనంగా జయశంకర్ జయంతి



*ముదిగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :*

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఎస్సై తోట నాగరాజు చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ పోరాటం మరవరానిదని తెలంగాణ రాష్ట్ర సాధన ఊపిరిగా తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా పోరాటం చేశారని, తను చేసిన త్యాగాలను తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరవలేరని ఎస్సై తోట నాగరాజు తన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముచ్చర్ల క్రీడా ప్రాంగణానికి నేమ్ బోర్డు ఏర్పాటు

*కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో తెలంగాణ క్రీడా ప్రాంగణంకు నేమ్ బోర్డును సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత, క్రీడాకారులు క్రీడా ప్రాంగణంను వినియోగించుకోవాలని కోరారు. క్రీడా రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. క్రీడాలు శారీరక, మానశిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఐక్యమత్యంను పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులకు మెరుగైన సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి. రవికుమార్, టీప భాస్కర్, కామేపల్లి సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరావు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.




## జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి ఆదర్శం కావాలి



*నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:*

ఆచార్య జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య వెల్లడించారు. తెలంగాణ మహోన్నత ఉద్యమ శిఖరం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఆమె అన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని ఆమె చెప్పారు. శనివారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, స్దానిక ఎంపిడివో కే. జమలారెడ్డి, ఏపివో ఆర్. సునీత, టైపిస్టు హుస్సేన్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



*తిరుమలాయపాలెం ఆగస్టు 6 ప్రభాతవార్త*

ఆరు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ అని ఎంపీపీ బోడ మంగీలాల్ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంగీలాల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర పాలనలో నాడు తెలంగాణకు జరిగిన నష్టాలను, కష్టాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షలను ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లో రగిలించిన తెలంగాణ స్వాప్నికుడు జయశంకర్ అని పేర్కొన్నారు.

ఎంపీపీగా బోడ మంగీలాల్ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఎంపీటీసీలతో కలిసి ఆయన ఛాంబర్లో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి నేతృత్వం లో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మూడు సంవత్సరాల కాలంలో ఆకేరు, పాలేరు వాగులపై చెక్‌డ్యామ్‌లు, ఆరుకోట్లతో మన ఊరు మన బడి మరమ్మతులు, ఐదు గ్రామాల్లో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలు, సీసీరోడ్లు, బిటి రహదారులను మంజూరు చేయటం జరిగిందని వివరించారు.

..కేజీబివిలో ఏకరూప దుస్తులు పంపిణీ....

ఉన్నత లక్ష్య సాధన దిశగా విద్యార్థులు ప్రణాళికతో చదవాలని మాజీ అదనపు కలెక్టర్ సురభి సత్తయ్య, ఎంపీపీ మంగీలాల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీబివిలో విద్యార్థినిలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ, ఎంపిడిఓ జయరాం, ఎంపివో రాజేశ్వరి, ప్రత్యేక అధికారి రమాకుమారి, ఎంపిటిసిలు, అంబేద్కర్, శంకర్, మాలతి, వెంకటేశ్వర్లు, రేణుక, లింగయ్య, పాప, ఉపసర్పంచ్ ఉపేందర్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో డ్యూయల్ డెస్క్‌లు పంపిణీ

**రూ.10లక్షలతో 150 డ్యూయల్ డెస్క్‌లు ప్రారంభం**

**డ్యూయల్ డెస్క్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 6*

నాణ్యమైన విద్యను అందించటమే ప్రభుత్వ లక్ష్యం అని, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం





అడుగులలో భాగంగా డ్యూయల్ డెస్క్‌లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని శాంతినగర్ ఏఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ. 10లక్షలతో సమకూర్చిన 150 డ్యూయల్ డెస్క్‌లను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం పంపిణీ చేశారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమకు అన్ని వసతులు కల్పించినందున కళాశాల పూర్వ విద్యార్థి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏఎస్‌ఆర్ కళాశాల పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నానని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో నాటి వసతులతో పోల్చుకుంటే నేడు అన్ని వసతులతో విద్యను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తాను చదువుకున్న ఈ కళాశాలకు తన వంతుగా తనకు తోచిన రీతిలో ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తూనే ఉంటానని హామీ ఇచ్చారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించటమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకునానరని మంత్రి వివరించారు. మునుపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సీట్ల కోసం ఎమ్మెల్యేలు, మంత్రులతో సిఫారసు చేసుకునే స్థాయికి ప్రభుత్వ విద్యను తీసుకొచ్చిన ఘనత సిఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. కోట్ల రూపాయలను వెచ్చించి



ప్రతి విద్యార్థికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరే విధంగా ప్రభుత్వం సకల సౌకర్యాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ షాతిమా జోహారా, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మక్బూల్, కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సినిమాను అన్ని సినిమా హాళ్లలో ప్రదర్శించాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

*ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 6*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గాంధీ సినిమాను జిల్లాలోని అన్ని సినిమాహాళ్లల్లో పాఠశాల విద్యార్థుల కొరకు ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌తో కలిసి విద్యాశాఖ అధికారులు, సినిమాహాళ్ల యాజమాన్యం, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన నేపథ్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఇట్టి సందర్భం ప్రతి భారతీయునికి గర్వకారణమని ఆయన తెలిపారు. 14 రోజుల పాటు ఘనంగా ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా ఈనెల 8వ తేదీ నుండి 22 వరకు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుండి 11 వరకు, తిరిగి 16 నుండి 21 వరకు ప్రతి సినిమాహాల్లో ఉదయం 10గంటల నుండి 1.15 వరకు గాంధీ సినిమా ప్రదర్శించాలన్నారు. జిల్లాలో సుమారు 92వేల మంది 6 నుండి 10వ తరగతి విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు 10వేల మంది విద్యార్థులకు ప్రదర్శన చూపించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సినిమాహాల్లో పోలీస్ బందోబస్తు ఉంటుందని, మొదటి వారంలో ప్రభుత్వ, రెండో వారంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను పంపాలని, ప్రదర్శనకు ప్రభుత్వ పాఠశాలలకు వాహనాలు సమకూర్చాలని అన్నారు. ఇబ్బందులు కలుగకుండా పాఠశాలల సమయంను చూసుకోవాలని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా సినిమాహాళ్ల యాజమాన్యం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వాలని ఇది ఒక మంచి అవకాశంగా భావించాలని అన్నారు. సినిమా హాల్లో టాయిలెట్లు శుభ్రంగా ఉంచాలని, బాల్కనీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.మధుసూధన్, అదనపు డిసిపి శబరీష్, డిఈవో యాదయ్య, డిటిఓ కిషన్‌రావు, ఎంఈవోలు, సినిమా హాళ్ల యాజమాన్య ప్రతినిధులు, ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజెయు జాతీయ అధ్యక్షునికి ఘనస్వాగతం

*ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం*

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డికి టియుడబ్ల్యుజ (ఐజేయు) ఖమ్మంజిల్లా కమిటీ ఘనస్వాగతం పలికింది. వైరాలో జరిగే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి జిల్లాకు విచ్చేసిన శ్రీనివాస్‌రెడ్డిని శనివారం ఉదయం ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యు.జే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, మామిడాల భూపాల్‌రావు, టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా



ఉపాధ్యక్షులు మోహిద్దీన్, కోశాధికారి జనతా శివ, ఆర్గనైజేషన్ సెక్రటరీ వై.మాధవరావు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### పంద్రాగస్టు వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు06:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏరియా అధికారులతో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జీఎం కార్యాలయ ఆవరణలో, పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే విద్యార్థులు కమ్యూనిటీహాలుకు విచ్చేయనున్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. మామిడి తోరణాలతో, త్రివర్ణపతాకాలతో అలంకరింపజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, ఏజీఎం(కేపీయూజీ) జి.నాగేశ్వరరావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఈఅండ్ఎం) నర్సిరెడ్డి, డీజీఎం(ఐఈడీ) కే.వెంకట్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, సీనియర్ అకౌంట్స్ అధికారి సంధ్య, ఎస్టేట్స్ ఆఫీసర్ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం ప్రభాతవార్త :*



ఈనెల 9వ తారీకు మంగళవారం నాడు జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసి నాయకుల సమక్షంలో ఘనంగా ఏర్పాటు చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పో ట్రూ సంబంధిత ఆదివాసి నాయకులకు సూచించారు. ముఖ్యంగా తొమ్మిదో తారీఖు ఉదయం అంబేద్కర్ సెంటర్లోని ఆదివాసి తెగల కొరకు పోరాటం జరిపిన మహనీయులకు నివాళులర్పించి అనంతరం అక్కడి నుండి ర్యాలీగా గిరిజన భవనం వరకు వచ్చే విధంగా సంబంధిత ఆదివాసి నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన భవనంలో వివిధ ఆదివాసి తెగల సాంప్రదాయానికి సంబంధించిన కొమ్ము కోయనృత్యం, నాయకపోడు కొండ రెడ్ల కళాకారులతో సాంప్రదాయ నృత్యాలు తో పాటు గిరిజనులకు సంబంధించిన కళాకృతులను అవసరమైతే సాంప్రదాయకమైన వంటకాలు చేసే విధంగా సంబంధిత ఆదివాసి నాయకులు శ్రద్ధ చూపాలని, అనంతరం ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగ నాయకులచే ప్రసంగాలు వంటివి ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత ఆదివాసి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో(జనరల్) డేవిడ్ రాజ్, ఏవో, భీమ్, భద్రాచలం ఆదివాసి కమిటీ అధ్యక్షులు కృష్ణ దొర, కార్యదర్శి రవివర్మ, ఆదివాసి సమితి సలహాదారుడు వీరభద్రం, కొండ రెడ్ల సంఘం అధ్యక్షులు మురళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్ష

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*

ఆదివారం జరగబోయే పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులకు జిల్లా ఎస్పీ వినీత్ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల నిబంధనలను పూర్తిగా తెలుసుకొని పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఈ ప్రిలిమినరీ పరీక్షలో నెగిటీవ్ మార్కులు ఉన్నందున అభ్యర్థులు ప్రశాంతంగా తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు పూరించడం వల్ల మంచి పలితాలను సాధించవచ్చని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలోని కొన్ని పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. రాత పరీక్ష జరిగే సమయంలో జిరాక్సు సెంటర్లను, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు.